ప్రజాశక్తి

గురువారం 8 మే 2025 | 8 పేజీలు

ఎన్‌టిఆర్ | కృష్ణా

అప్పుడు అలా...ఇప్పుడు ఇలా

ఐనంపూడిలో పహారా కాస్తున్న పోలీసులు

- మోసపోయామంటున్న ఐనంపూడి దళితులు
- భూముల కోసం సిపిఎం, ప్రజా సంఘాల అండతో 40 ఏళ్లుగా పోరాటం
- మంత్రుల సభ బహిష్కరణ
- నిరసన తెలపకుండా పోలీసుల పహారా
- సిపిఎం నేతలు, దళితుల అరెస్టు

ప్రజాశక్తి-పామర్రు, గుడ్లవల్లేరు, మచిలీపట్నం అర్బన్

టిడిపి కూటమి ప్రభుత్వంతో తాము మోసాపోయామని అంటున్నారు ఐనంపూడి గ్రామ దళితులు. తమ పోరాటంతో ప్రభుత్వం స్వాధీనం చేసుకున్న భూములను తమకు పంపిణీ చేస్తామని చెప్పారని, కానీ ఆచరణలో పెద్దలకు కట్టబెటేందుకు ప్రయత్నిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కృష్ణాజిల్లా పామర్రు మండలం ఐనంపూడి గ్రామ దళితవాడ బుధవారం పోలీసుల దిగ్బంధంలో ఉండిపోయింది. ఆ గ్రామంలో రూ.11 కోట్లకుపైగా నిధులతో 650 ఎకరాల్లో పారిశ్రామిక హబ్ నిర్మాణానికి జిల్లా ఇన్చార్జి మంత్రి వాసంశెట్టి సుభాష్, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, స్థానిక ఎంఎల్‌ఎ వర్ల కుమార్ రాజా శంకుస్థాపన చేశారు. అయితే శంకుస్థాపన కార్యక్రమాన్ని నిలిపివేయాలని ఆందోళనకు సిద్ధమవుతున్న విషయం తెలుసుకున్న పోలీసులు... సిపిఎం పామర్రు మండల కార్యదర్శి ఓడుగు గంగాధర్ ప్రసాద్, సీనియర్ నాయకులు ముళ్ళపూడి విల్సన్‌తోపాటు గ్రామ దళితులు నంబూరు జోసఫ్ తంబి, మలగజ్జి వెంకటేశ్వరరావులను అరెస్టు చేశారు. అనంతరం వారిని గుడ్లవల్లేరు పోలీస్ స్టేషన్‌కు తరలించారు. శంకుస్థాపన కార్యక్రమం ముగిసేంతవరకు గ్రామ దళితులకు పోలీసులను పహారాగా ఉంచారు. దీంతో దళితవాడవాసులెవరూ శంకుస్థాపన కార్యక్రమానికి వెళ్లకుండా నిరసన తెలియజేశారు. పారిశ్రామిక హబ్ పేరుతో కేటాయించిన భూముల కోసం సిపిఎం, ప్రజా సంఘాల సహకారంతో దాదాపు నలభై ఏళ్లపాటు బొప్పన రాంబ్రహ్మం అనే భూస్వామితో ఐనంపూడి (మిగతా 2లో)

విద్యుత్ అధికారులకు వినతిపత్రం అందిస్తున్న సిపిఎం నేతలు సిహెచ్.బాబురావు, డి.కాశీనాథ్, కె.శ్రీదేవి, బి.సత్యబాబు, బి.రమణారావు, పి.కృష్ణ తదితరులు

ప్రజలను దోచుకుంటున్న విద్యుత్ మాఫియా

విద్యుత్ సౌధా వద్ద ధర్నాలో సిపిఎం నేతలు బాబూరావు, కాశీనాథ్

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్

మైనింగ్ మాఫియాలాగా విద్యుత్ మాఫియా కొత్తగా తెరపైకి వచ్చిందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు, రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాథ్ అన్నారు. ప్రజలపై విద్యుత్ భారాలు చేయొద్దని, స్మార్ట్ మీటర్లు పెట్టొద్దని డిమాండ్ చేస్తూ సిపిఎం ఆధ్వర్యంలో బుధవారం నగరంలోని విద్యుత్ సౌధ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో వారు మాట్లాడుతూ ఈ విద్యుత్ మాఫియా ప్రతి ఇంటి నుండి ప్రతి రోజూ విద్యుత్ ఛార్జీల రూపంలో ప్రజలను దోపిడీ చేస్తోందన్నారు. ప్రభుత్వాలు వివిధ రూపాల్లో ఛార్జీలు వసూలు చేస్తూ కార్పొరేట్ కంపెనీల జేబులు నింపుతున్నాయని విమర్శించారు. ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా కార్పొరేట్ కంపెనీలు, ఉన్నతాధికారులు, అధికార పార్టీ నేతలు, ప్రజాప్రతినిధులు కుమ్మక్కయి విద్యుత్ రంగాన్ని కబళించి వేస్తున్నారని వివరించారు. అదానీ సెకీ, యాక్సిస్

సిపిఎం శ్రేణులు, ప్రజలను అడ్డుకుని ఫ్లెక్సీలను లాగివేస్తున్న పోలీసులు

ఒప్పందాలతోపాటు ప్రజలపై భారాలు మోపే అన్ని అవినీతి విద్యుత్ ఒప్పందాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ ఛార్జీల విషయంలో నమ్మకద్రోహం చేసిందన్నారు. ఇచ్చిన మాట తప్పి ప్రజలను మోసం చేసిందని, రూ.14,485 కోట్ల భారం వారి నెత్తిన మోపిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో స్మార్ట్ మీటర్లు పెడితే పగలగొట్టాలని ప్రస్తుతం మంత్రిగా ఉన్న లోకేష్ పిలుపునిచ్చారని, కానీ అధికారంలోకి వచ్చి పూర్తిగా ప్లేటు ఫిరాయించారని విమర్శించారు. ఇళ్లకు (మిగతా 2లో)

ప్రతి నియోజకవర్గంలోనూ పారిశ్రామిక కారిడార్లు

- కృష్ణాజిల్లా ఇన్చార్జి మంత్రి సుభాష్

ప్రజాశక్తి - పామర్రు : ప్రతి నియోజకవర్గంలోనూ పారిశ్రామిక కారిడార్ ఏర్పాటు చేయాలనేది ప్రభుత్వ నిర్ణయమని కృష్ణాజిల్లా ఇన్చార్జి మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. పామర్రు మండలం ఐనంపూడిలో 6.40 ఎకరాల్లో ఇండస్ట్రియల్ హబ్ నిర్మాణానికి ఆయన బుధవారం శంకుస్థాపన చేశారు. అనంతరం జరిగిన సభలో మంత్రి సుభాష్ మాట్లాడుతూ రూ.11 కోట్ల ఖర్చుతో పనులకు ప్రారంభోత్సవం జరిగిందన్నారు. ఇందుకుగాను ఎంఎస్ఎంఇ పథకం ద్వారా కేంద్ర ప్రభుత్వం 70 శాతం, రాష్ట్ర ప్రభుత్వం 30 శాతం నిధులను వెచ్చిస్తున్నాయని తెలిపారు. ఇప్పటికే నిమ్మలూరులో ఏర్పాటుచేసిన బెల్ కంపెనీని ప్రధాని చేతుల మీదుగా ప్రారంభించనున్నట్లు తెలిపారు. పారిశ్రామిక రంగాన్ని అభివృద్ధి చేసి తద్వారా రాష్ట్రంలో 20 లక్షల మంది యువతకు ఉపాధి కల్పించాలనేది ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యమన్నారు. దీనిలో భాగంగా రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో



పారిశ్రామిక హబ్ పనులను ప్రారంభిస్తున్న జిల్లా ఇన్చార్జి మంత్రి సుభాష్, చిత్రంలో మంత్రి కొల్లు రవీంద్ర, ఎంఎల్ఎ వర్ల కుమార్ రాజా

అందుకు తగిన ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారని చెప్పారు. ఇప్పటికి 40 నియోజకవర్గాల్లో ఇండస్ట్రియల్ హబ్‌లను ఏర్పాటు చేయడానికి మొదటి దశ ప్రణాళిక సిద్ధమైందన్నారు. ఔత్సాహక పారిశ్రామికవేత్తలకు ప్రభుత్వం వెన్నుదన్నుగా నిలుస్తుందన్నారు. పరిశ్రమల స్థాపనకు (మిగతా 2లో)

తీరంలో నిఘా

ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్: ఆపరేషన్ సింధూర్ విజయవంతం కావడంతో పాకిస్తాన్ తీవ్రవాదులు సముద్రతీరంలోకి చొచ్చుకొని వస్తారేమోనని ఉద్దేశంతో కృష్ణాజిల్లా ఎస్పి ఆర్.గంగాధర్ ఆధ్వర్యంలో

మెరైన్ పోలీసులు అప్రమత్తం అయ్యారు. గ్రామాలను జల్లెడ పడుతున్నారు. కొత్త వ్యక్తుల రాకపోకలను గమనిస్తున్నారు. దీనిలో భాగంగా గిలకలదిండి మెరైన్ సిఐ వంశీకృష్ణ, సబ్ ఇన్‌స్పెక్టర్ బోస్ మాట్లాడుతూ కృష్ణాజిల్లా తీర ప్రాంతమైన గిలకలదిండి, పాలకాయతిప్ప, వరలగొందితిప్ప మెరైన్ సిబ్బంది ప్రతి గ్రామాన్ని అనుక్షణం గమనిస్తున్నారన్నారు. ఆరు డ్రోన్లు నిరంతరం సముద్ర తీరంలో జల్లెడ పడుతున్నాయన్నారు. గిలకలదిండిలో 17 మంది, వర్లగొందితిప్పలో 22 మంది, పాలకాయతిప్పలో 26 మంది నిత్యం గస్తీ నిర్వహిస్తున్నారన్నారు. కృష్ణాజిల్లా తీరం 110 కిలోమీటర్లు నిఘా ఉంచి ఎప్పటికప్పుడు వివరాలు సేకరిస్తున్నామన్నారు.

ప్రకృతి వ్యవసాయం అభినందనీయం

... వార్త 5లో

మా బకాయిలు చెల్లించండి

... వార్త 8లో

రసాభాసగా టిడిపి సమావేశం

ప్రసంగం ఆపి వెళ్లిపోయిన ఎంఎల్‌ఎ వసంత

ప్రజాశక్తి - మైలవరం : స్థానిక టిడిపి కార్యాలయంలో బుధవారం నిర్వహించిన టిడిపి సంస్థాగత ఎన్నికల ప్రత్యేక సమావేశం ఎంఎల్‌ఎ సాక్షిగా రసాభాసగా మారింది. టిడిపి అధినేత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పార్టీ సంస్థాగత ఎన్నికలను మే 15 నాటికి పూర్తి చేయాలని ఆదేశించడంతో స్థానిక టిడిపి కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేశారు. గ్రామాల్లో నాయకులంతా కలిసి ఉండాలని గ్రూపులుగా విడిపోయి పనుల కోసం ఎవరికి వాళ్లే వస్తే తానేమీ చేయలేనని అందరూ కలసికట్టుగా ఉండాలని ఎమ్మెల్యే వసంత కష్ణ ప్రసాద్ ప్రసంగిస్తూ ఉండగా సమావేశానికి హాజరైన ఓ టీడీపీ నాయకుడు ఎమ్మెల్యే ప్రసంగాన్ని అడ్డుకొని 'గ్రూపులు వచ్చిందే మీ వల్ల' అంటూ ఎమ్మెల్యేపై ఆగ్రహం వ్యక్తం చేసినట్లు సమాచారం. మీరే గ్రూపులను ప్రోత్సహిస్తూ టిడిపి పార్టీ కోసం కష్టపడిన వారిని పక్కన పెడుతున్నారంటూ మధ్యలో వచ్చిన వారికి పెత్తనం ఇస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేసినట్లుసమాచారం. 'మాపై ఇన్చార్జిని పెట్టి మమ్మల్ని రుద్దుతున్నారని ఆఫీసుకు

మాట్లాడుతున్న ఎంఎల్‌ఎ వసంత

వస్తే సరైన సమాధానం చెప్పేవారు కూడా లేరని ఇన్చార్జ్ పెత్తనం ఎక్కువైందని కొంతమందిని ఇన్చార్జిని ప్రోత్సహిస్తూ మరి కొందరిని అణగదొక్కుతున్నారని, ఇన్చార్జిలతో పాలన చేస్తూ తమను అవమానపరుస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది. టిడిపి నాయకుడి మాటలకు ఖంగుతిన్న ఎంఎల్‌ఎ తన ప్రసంగాన్ని అర్ధాంతరంగానే ముగించి వెళ్లిపోయినట్లు సమాచారం. ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ టిడిపిలో చేరిన నాటి నుంచి నియోజకవర్గంలో సీనియర్లను విస్మరిస్తున్నారని, సీనియర్లను సైతం పక్కన పెడుతున్నారని కొంతమంది నాయకులు బహిరంగంగానే విమర్శిస్తున్నారు.

అగ్ని ప్రమాదాలపై అవగాహన

ప్రజాశక్తి-విజయవాడ: విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు అగ్ని ప్రమాదాలను నిరోధించడానికి

బుధవారం ఉదయం గాయత్రి నగర్ లో ఉన్న విఎస్ఎన్ షాపింగ్ మాల్, వాల్ట్ బ్రేవరీ (పబ్), మాక్స్ షో రూమ్, కోర షోరూమ్ మరియు పీటర్ ఇంగ్లాండ్ షోరూమ్ ఆకస్మిక తనిఖీ చేసారు వి యం సి సిబ్బంది.ఈ కార్యక్రమంలో అగ్ని ప్రమాదం జరగకుండా ఉండేందుకు తీసుకోవాల్సిన నిరోధక చర్యలు, అగ్ని ప్రమాద నిరోధక పరికరాలను ఉపయోగించు విధానము, అగ్ని ప్రమాదం జరిగినప్పుడు మంటలను ఎలా అర్పాలి, ఎటువంటి పరికరాలను ఉపయోగించాలి, ఫైర్ స్ప్రింక్లర్స్, స్మోక్ డిటెక్టర్స్, ఎక్కడెక్కడ అమర్చాలి, వాటి వలన స్మోక్ అలారం ఎలా వస్తుంది, అగ్ని ప్రమాదం జరగకుండా కాంప్లెక్స్ చుట్టూ ఫైర్ సేఫ్టీ మెజర్స్ ఏమేం ఉండాలి వంటి విషయాలపై వారికి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్ మాల్యాద్రి, స్టేషన్ ఫైర్ ఆఫీసర్ రాజా, ఎన్టీఆర్ కాంప్లెక్స్ వ్యాపారస్తులు, సిబ్బంది పాల్గొన్నారు.

మొదటిపేజీ తరువాయి

ప్రజలను దోచుకుంటున్న విద్యుత్ మాఫియా

స్మార్ట్ మీటర్లు పెడితే ప్రజలు పగలగొట్టే పరిస్థితి వస్తే దానికి కూటమి ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి వస్తుందని హెచ్చరించారు. స్మార్ట్ మీటర్ల ఏర్పాటును అడ్డుకుంటామని హెచ్చరించారు. అనంతరం అధికారులకు సిపిఎం నేతలు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కె.శ్రీదేవి, విజయవాడ వెస్ట్, సెంట్రల్, ఈస్ట్ సిటీల కార్యదర్శులు బోయి సత్యబాబు, బి.రమణారావు, పి.కష్ణ, నాయకులు కె.దుర్గారావు, ఇ.వి.నారాయణ, జి.ఆదిలక్ష్మి, బి.చిన్నారావు, చంద్రశేఖర్, సుబ్బారావు, సూరిబాబు, కె.రమణ పాల్గొన్నారు.

అప్పుడు అలా... ఇప్పుడు ఇలా

గ్రామస్తులు పోరాడారు. కోర్టుల చుట్టూ తిరుగుతూ ఆ భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకునేలా చేశారు. గత ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు "గట్టిగా పోరాడండి, ఈ భూములు మీకే చెందాలి" అని కబుర్లు చెప్పిన టిడిపి నాయకులు ఆ పార్టీ అధికారంలోకి రాగానే మాట మార్చేశారు. గత ప్రభుత్వం, అధికారులు, కలెక్టర్‌తో సహా అందరూ ఆ గ్రామ దళితులకు సంబంధిత భూమిని పంపిణీ చేస్తామని వాగ్దానం చేసినా అమలు చేయలేదు. ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం మూడో కంటికి తెలియకుండా భూమిని పారిశ్రామిక హబ్ పేరుతో పెద్దలకు అప్పగించేందుకు సిద్ధమైంది. పామర్రు మండలంలో పరిశ్రమలకు అవసరమైన విశాలమైన భూములు అనేకం ఉన్నాయి. గతంలో పలు అభివృద్ధి పనులకు కోసం శంకుస్థాపనలు చేసిన భూములు అనేక ఇప్పటికీ ఖాళీగా ఉన్నాయి. వాటిని అభివద్ధి చేసే దిక్కులేదని, కానీ తమకు పంపిణీ చేయాల్సిన భూములను మాత్రం పెద్దలకు అప్పగించడానికి ప్రయత్నిస్తున్నారని ఐనంపూడి దళితులు విమర్శిస్తున్నారు. అసలు ఈ ప్రభుత్వానికి సిగ్గుందాని ప్రశ్నిస్తున్నారు. స్థానిక నాయకులు కమీషన్లు దండుకోవటానికి ప్రయత్నిస్తున్నారని పేర్కొంటున్నారు. ప్రజలు అన్ని విషయాలు గమనిస్తున్నారని, ప్రభుత్వం వెంటనే పునరాలోచించి తమకు ఆ భూములను పంపిణీ చేయాలని ఐనంపూడి దళితులు డిమాండ్ చేస్తున్నారు. సిపిఎం నేతలు, గ్రామస్తుల అరెస్టును పార్టీ కృష్ణాజిల్లా కార్యదర్శి వై.నరసింహారావు తీవ్రంగా ఖండించారు. ఇప్పటికైనా ఆ భూముల కోసం పోరాడిన గ్రామ పేదలకు పంచాలని కోరారు.

ప్రతి నియోజకవర్గంలోనూ పారిశ్రామిక కారిడార్లు

వారు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. కష్ణాజిల్లాలో ముందుగా పామర్రు నియోజకవర్గంలో ఈ హబ్‌ను ప్రారంభించడం హర్షణీయమన్నారు. ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ ఉపాధి కల్పన తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. సభకు అధ్యక్షత వహించిన ఎంఎల్ఎ కుమార్ రాజా మాట్లాడుతూ ఈ పారిశ్రామిక హబ్ వల్ల స్థానికంగా 500 మందికి ఉపాధి లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ, ఎపిఐఐసి జోనల్ మేనేజర్ కె.బాబ్జి, జిల్లా ప్రాజెక్టు కమిటీ ఉపాధ్యక్షుడు వల్లూరుపల్లి గణేష్, ఎంపిడిఒ జ్యోతి, తహశీల్దారు రవికాంత్, జనసేన పామరు నియోజకవర్గ ఇన్చార్జి తాడిశెట్టి నరేష్, టిడిపి మండల అధ్యక్షుడు కుదరవల్లి ప్రవీణ్, కార్యదర్శి ఈడే నాని, గ్రామ మాజీ సర్పంచ్ భరత్ తదితరులు పాల్గొన్నారు.

అల్లూరి సీతారామరాజుకు నివాళులర్పిస్తున్న మేయర్ భాగ్యలక్ష్మి

అల్లూరి సీతారామరాజుకు నివాళి

ప్రజాశక్తి-విజయవాడ: విజయవాడ నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో అల్లూరి సీతారామరాజు వర్ధంతి కార్యక్రమం బుధవారం జరిగింది. నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మీ, నగర కమిషనర్ ధ్యానచంద్ర వేర్వేరు కార్యక్రమాల్లో అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు భారత స్వాతంత్ర్య పోరాటంలో తన ప్రాణాలను అర్పించి, దేశానికి అపూర్వమైన స్ఫూర్తినిచ్చిన మహానుభావుడు అని అన్నారు. దేశభక్తి, ధైర్యసాహసాల పరాకాష్ఠగా నిలిచిన ఆయన జీవితం ప్రతి భారతీయుడికి మార్గదర్శకమని పేర్కొన్నారు. నేటి యువత అతని స్ఫూర్తిగా తీసుకొని దేశసేవకు ముందుకు రావాలని కోరారు. ప్రజల సేవ చేయడం ద్వారా నిజమైన దేశభక్తిని చాటాలని ఆమె అన్నారు. కమిషనర్ ధ్యానచంద్ర మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు దేశ చరిత్రలో స్వాతంత్ర్య సమరయోధుడిగా చిరస్థాయిగా నిలిచిపోయారని పేర్కొన్నారు.ఆయన ధైర్యం, త్యాగం, దేశభక్తి మనకు ఎప్పటికీ పాఠాలుగా ఉంటాయన్నారు. అటువంటి మహానుభావుడికి నివాళులు అర్పించడం గర్వకారణం అన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ (ప్రాజెక్టు) డాక్టర్ చంద్రశేఖర్, చీఫ్ ఇంజనీర్ ఆర్ శ్రీనాథ్ రెడ్డి, సూపరింటెండింగ్ ఇంజినీర్లు పి. సత్యనారాయణ, పి. సత్యకుమారి, అకౌంట్ ఆఫీసర్ సత్యనారాయణమూర్తి, ఇతర విఎంసి సిబ్బంది, ఉద్యోగులు పాల్గొన్నారు. విఎంసి ఉద్యోగులు, సిబ్బంది అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఆయన త్యాగాన్ని స్మరించుకున్నారు.

అల్లూరి సీతారామరాజుకు నివాళులర్పిస్తున్న కమిషనర్ ధ్యానచంద్ర

ఆటోడ్రైవర్ నిజాయితీ

బాధితులకు నగలు అప్పగింత

ప్రజాశక్తి-విజయవాడ: ఒక ఆటో డ్రైవర్ అత్యంత నిజాయితీ పలువురికి ఆదర్శంగా నిలిచింది. కృష్ణలంక పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... ఈ నెల 6రాత్రి 8.30 గంటల సమయములో విజయవాడ బస్ స్టాండ్‌లో నాగేంద్ల ఇందిరా (గహిణి) , భర్త పట్టంరాజు (టీచర్) ఇద్దరూ ఇందిరా తండ్రి సంవత్సరికం సందర్భంగా విజయవాడలో బస్ స్టాండ్‌లో దిగి పూర్ణానాంద పేటకు ఆటో

మాట్లాడుకొని పూర్ణానంద పేటలో దిగారు. తనతో పాటు తెచ్చుకున్న సుమారు 250 గ్రాముల బంగారపు వస్తువులు ఉన్న బ్యాగ్ ను ఆటో లో మర్చిపోవటంతో సదరు బ్యాగ్ ఆటో డ్రైవర్ కాళ్లపైడి నాయుడు కష్ణలంక పోలీస్‌లకు పోయిన బంగారపు వస్తువులను అప్పగించాడు. కష్ణలంక పోలీస్ వారు ఇందిరాకు బ్యాగ్ అప్పగించారు. నిజాయితీగా బంగారపు బ్యాగును అప్పగించిన ఆటో డ్రైవర్ పైడి నాయుడును సిఐ నాగరాజును అభినందించి సన్మానించారు.

పేరుమార్పు / సవరణ

నేను కోండ్రు మణితేజ భూషణ్, S/o కోండ్రు గణేష్‌బాబు, నివాసం : డోర్‌నెం. 19-13-35/10, కోండ్రూస్ హోమ్, సిటీ కేబుల్ దగ్గర, పాత రాజరాజేశ్వరిపేట, విజయవాడ. నా యొక్క డి-మాట్ ఖాతా Foil No.12147349 లో నా పేరు మణితేజ భూషణ్ అని ఇంటిపేరు లేకుండా తప్పుగా నమోదు కాబడినది. ఇప్పుడు నా పేరు సవరణ చేసుకోగా **కోండ్రు మణితేజ భూషణ్ S/o కోండ్రు గణేష్‌బాబు KONDRU MANI TEJA BHUSHAN, S/o KONDRU GANESH BABU)** గా మార్చుకోవటం జరిగినది. నేటి నుండి నా పేరును **KONDRU MANI TEJA BHUSHAN, S/o. KONDRU GANESH BABU** గా పిలవబడును. డి-మాట్ ఖాతా మరియు భవిష్యత్ సవరణలకు.

ఒరిజినల్ పొలం దస్తావేజులు పోయినవి

కృష్ణాజిల్లా గుడ్లవల్లేరు మండలం కవుతరం గ్రామానికి చెందిన చాపరాల వెంకట అప్పారావు కుమారుడు చాపరాల జగన్మోహన రావు కు చెందిన సర్వేనెంబర్ 507-2, ఖాతా నెం. 1119 కవుతరం విస్తీర్ణంలోని 3 ఎకరాల 55 సెంట్లకు సంబంధించిన ఒరిజినల్ డాక్యుమెంట్స్ గుడ్లవల్లేరులో ఫోటోస్టాట్ తీసుకుని వస్తుండగా ఎక్కడో జారిపడి పోయాయి. ఎవరికైనా దొరికిన ఎడల ఈ నెంబరుకు అప్పగించవలసిందిగా కోరుచున్నాము.

సెల్ నెంబర్ 9848 172 949

ఇట్లు
చాపరాల జగన్మోహనరావు

లింక్ డాక్యుమెంట్లు పోయినవి

లింక్ డాక్యుమెంట్లు నెం.2068/1993 & నెం.2070/1993 ఒరిజినల్ పోయినవి. గన్నవరం మండలం గొల్లనపల్లి కి చెందిన అంకెం చిన్న పంగిడయ్య (దివంగత) వెంకయ్య కుమారుడు, ప్రస్తుతం డోర్ నెం.3-112లో నివసిస్తున్నారు. ఆధార్ నం.5038 7578 0052. సెల్ నం.9490958595. నా సోదరుడు అంకెం సూర్య రావు నుండి S.R.O. వద్ద రిజిస్టర్డ్ సేల్ డీడ్స్ నెం.1109/2001, & నెం.1157/2001 ద్వారా ఒక భూమిని కొనుగోలు చేసాను. గన్నవరం. రిజిస్ట్రేషన్ సమయంలో నా సోదరుడు ఒరిజినల్ లింక్ డాక్యుమెంట్స్ రిజిస్ట్రేషన్ చేశాడు. నేను 25.04.2025న నా స్నేహితుడితో కలిసి నా మోటారు వాహనంలో గొల్లనపల్లి నుండి గన్నవరం వరకు జిరాక్స్ కాపీల కోసం ప్రయాణిస్తున్నప్పుడు, చెప్పిన ఒరిజినల్ లింక్ డాక్యుమెంట్లు నెం. 2068/1993 & నెం.2070/1993 లను పోగొట్టు కున్నాను. అవి ఎవరికైనా దొరికిన ఎడల ఈ క్రింది ఫోన్ నెంబర్ కు తెలియజేయగలరు.

ఇట్లు
9490958595,
గొలనపల్లి,

ప్రకటన

నా క్లైంటు యన్.టి.ఆర్.జిల్లా, విజయవాడ రూరల్ మండలం, నున్న గ్రామం, నున్న చెరువు, డోరు నెం. 6-150 రు కాపురస్తురాలు నందిగం అక్కయ్యచారీ గారి కుమారుడు నందిగం కోటేశ్వరరావు గారు సంజాయిషీ పొంది యావన్మందికి తెలియజేయునది, యన్.టి.ఆర్. జిల్లా, విజయవాడ రూరల్ మండలం, నున్న గ్రామం డోరు నెం.6-150 రుకు చ.గ.121.0 లు స్థిరాస్తి ఖాళీ నివేశన స్థలమును పేకేటి సుబ్బారావు గారి కుమారుడు పేకేటి దుర్గారావు గారి వలన ది. 27-07-2009వ తేదీన క్రయమును పొంది, శ్రీ నున్న సబ్ రిజిస్ట్రారు వారి ఆఫీసులో 1వ పుస్తకం, నెం. 1165/2009 రుగా విక్రయ దస్తావేజును రిజిష్టరు చేయించుకొని యున్నారు. అప్పటి లగాయతు సదరు ఆస్తిని వారు సర్వ హక్కులతో నిర్వివాదముగా అనుభవించుచూ యుండి యున్నంతలో సదరు పై తెలిపిన వారి తాలూకు స్థిరాస్తి దస్తావేజును పై తెలిపిన అడ్రస్సు నుండి కొద్దిరోజుల క్రిందట విజయవాడ తీసుకొని వచ్చు క్రమములో విజయవాడ బస్టాండు నుండి బయటకు వచ్చిన తరువాత వారి తాలూకు స్థిరాస్తి విక్రయ దస్తావేజు యొక్క మొదటి పేజీ పోయినట్లుగా గుర్తించియున్నారు. కావున సదరు నెం.1165/2009 రు విక్రయ దస్తావేజు యొక్క మొదటి పేజీ లేదా నకళ్ళును ఉపయోగించి ఎవరైనా యెట్టి అన్యాక్రాంతములు జరిపిననూ నా క్లయింటు తీసుకొను యావత్తు సివిల్, క్రిమినల్ చర్యలకు బాధ్యులు కాగలరు. సదరు షెడ్యూలు దాఖలా ఆస్తి విషయమై ఎవరికైనా యెట్టి అభ్యంతరములు వున్న యెడల 10 రోజుల లోగా నాకు గానీ, నా క్లైంటునకు గాని లిఖిత పూర్వకముగా తెలియజేయగల నిర్ణయము. తరువాత వచ్చు ఆక్షేపణలు స్వీకరించబడవు.

షెడ్యూలు : యన్.టి.ఆర్.జిల్లా, నున్న సబ్ రిజిస్ట్రారు వారి యిలాకా, విజయవాడ రూరల్ మండలం, నున్న గ్రామ పంచాయితీ ఏరియాలో చేరిన, నున్న గ్రామ సర్వే నెం.616/4 రు దాఖలా చ.గ.121.0లు స్థిరాస్తి ఖాళీ నివేశన స్థలమునకు హద్దులు :

తూర్పు : నందిగం శ్రీనివాసరావు గారి ఆస్తి అ.50.5లు
దక్షిణము: భీమవరపు అంజిరెడ్డి గారి ఆస్తి అ.21.5లు
పడమర : అ.9.0లు వెడల్పు గల జాయింటు దారి అ.50.5లు
ఉత్తరము : అ.11.0లు వెడల్పు గల జాయింటు దారి అ.21.75లు

యీ నాలుగు హద్దుల మధ్య చ.గ. 121.0లు లేక చ.మీ. 101.17ర్ల స్థిరాస్తి ఖాళీ నివేశన స్థలమును

TORLIKONDA RAMAKRISHNA
M.A.,L.L.B.
Advocate,
D.No.7-135,
Venu Gopala Swamy Temple Street,
Nunna - 521212,
Vijayawada Rural Mandal,
Krishna District. Cell : 9849184404.

పేరుమార్పు / సవరణ

నేను కాకర్ల రాము S/o కాకర్ల రమేష్, నివాసం : డోర్ నెం. 32-13-50, బోయపాటి మాధవరావు వీధి, మొగల్‌రాజ్ పురం, విజయవాడ.

మా తల్లిగారు అయిన కాకర్ల శివకుమారి గారికి చెందిన పొలం డాక్యుమెంట్ (నెం.1895/1995), చేబ్రోలు, గుంటూరు జిల్లాలో కలిగివున్న దస్తావేజులో నా పేరు శంకర్ అని నమోదు కాబడినది. ఇప్పుడు నా పేరు సవరణ చేయగా కాకర్ల రాము నుండి **కాకర్ల శంకర్ S/o కాకర్ల రమేష్, కాకర్ల శివకుమారి (KAKARLA SHANKAR, S/O KAKARLA RAMESH, KAKARLA SIVA KUMARI)** గా సవరణ చేసుకోగా, నేటి నుండి నా పేరును **కాకర్ల శంకర్ (KAKARLA SHANKAR)** గా పిలవబడును.

IN THE COURT OF THE PRL. CIVIL (JUNIOR DIVISION) AT GUDIVADA
E.A.No. 105/2024
IN
E.P.No. 43/2023
IN
O.S.No. 338/2022

Between:
Vakkalagadda Venkata Ramana ...D.H.R/Plaintiff
And
Dokala Kotaiah, S/o. KrishnaAnjaneyulu, Hindu, aged about 53 years, Business, resident of Flat No.401, Sri Balaji Apartments, 10th ward, 2nd Lane Rajendra Nagar, Gudivada, Krishna District. ...JDR/Defendant

పై నెంబరు E.A.No.105/2024 లో JDR/ Defendant శ్రీ కోర్టువారు ప్రత్యామ్నాయ ఉత్తర్వులు (Substituted Service) ఇచ్చినందున పై నెంబరు E.A. లో ఏదైనా ఆక్షేపములు ఉన్న యెడల ది. 16-05-2025 తేదిన ఉదయం 10:30 ని॥ లకు శ్రీ కోర్టు వారి ఎదుట స్వయంగా గాని లేదా న్యాయవాది గారి ద్వార హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేనియెడల మీ పరోక్షములో తీర్మానించబడును.

Adjournment Date
16-05-2025

Kambhamapti Ravi
Advocate, Gudivada.
Cell No:9885074158

IN THE COURT OF THE MOTOR ACCIDENTS CLAIMS TRIBUNAL 1st ADJ JUDGE) AT KHAMMAM
MATOP No. 112/2025

Between:
Cheruku Pratap Reddy....Claim petitioner
And
1. Kattula Papa Rao (Driver) and others ... Respondents

NOTICE

To,
R2) Areppagari Sudhakar Yadav, S/o Sanjeeva Rayudu, Age: Adult, Occu: Owner of Bus bearing No.DD-01-N-9899, R/o M/s Sri KVR Travels, #94/13, 9th Ward, Nandigama, Ithavaram, Krishna District, Andhra Pradesh, Mobile: 7396607789, is the Respondent No.2 herein.

పైన తెలిపిన క్లయిమ్ పిటీషనర్, రెస్పాండెంట్ నెం. 2 అయిన మీ పై మోటారు వాహన ప్రమాద మీపై నష్టపరిహారం కొరకు పైన తెలిపిన కోర్టు వారి నందు దావా దాఖలు పరిచినారు. ఇట్టి దావాలో మీ హాజరు కొరకు ది. 16-6-2025 న వాయిదా ఉన్నది. ఆ రోజున మీరు స్వయంగా గాని లేక న్యాయవాది ద్వారా గానిది. 16-6-2025న ఉ॥ గం॥. 10-30 ని॥లకు పైన తెలిపిన కోర్టు వారి ఎదుట హాజరుకాగలరు. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

//కోర్టువారి అనుమతితో//

తుళ్ళూరి కృష్ణారావు,
న్యాయవాది, ఖమ్మం,
సెల్: 9959583995

కొత్త రేషన్ కార్డులకు దరఖాస్తులు ఆహ్వానం

ప్రజాశక్తి- నందివాడ : కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు నందివాడ మండల ఎమ్మార్వో ఎన్.గురుమూర్తి రెడ్డి అన్నారు. కార్డుల్లో మార్పులు, చేర్పులు చేసుకోవచ్చని తెలిపారు. గ్రామ వార్డు సచివాలయాలకు వెళ్లి పౌరులు తమ వివరాలను సైతం తెలుసుకోవచ్చునన్నారు. కొత్త రేషన్ కార్డులు, రేషన్ కార్డు విభజన, కొత్త సభ్యుల చేరిక, అడ్రస్ మార్పులకు అవకాశం కల్పిస్తున్నట్లు చెప్పారు. క్యూఆర్ కోడ్‌తో కూడిన స్మార్ట్ రేషన్ కార్డులను జారీ చేస్తామని, దీని ద్వారా రేషన్ వివరాలు తెలుసుకోవచ్చని అన్నారు. **ప్రజాశక్తి-మొవ్వ :** మండల కేంద్రమైన మొవ్వలో తహసీల్దార్ కార్యాలయంలో బుధవారం స్థానిక తహసిల్దార్ కె మస్తాన్‌రావు విలేఖరులతో మాట్లాడారు. సచివాలయాల్లో కొత్తగా రేషన్ కార్డులు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ కొత్తగా పెళ్లయిన వారు రేషన్ కార్డు కొరకు దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు.

ఆలయ నిర్మాణానికి విరాళం

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం మండలం కేసరపల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి మూల్పూరు సత్యనారాయణ - విజయలక్ష్మి జ్ఞాపకార్థం వారి కుమారులు మూల్పూరు మాధవన్ అండ్ బ్రదర్స్ రూ. 25 వేలు విరాళంగా బుధవారం అందజేశారు.

మాట్లాడుతున్న మండలి వెంకట్రాం

కొల్లి చక్రపాణి వర్ధంతి

ప్రజాశక్తి-మోపిదేవి : నేటితరం యువ నాయకులకు స్ఫూర్తిప్రదాత కొల్లి చక్రపాణి అని నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్ అన్నారు. బుధవారం మోపిదేవిలో టీడీపీ మాజీ మండల అధ్యక్షులు స్వర్గీయ కొల్లి చక్రపాణి తొమ్మిదో వర్ధంతి కార్యక్రమం ఘనంగా జరిగింది. టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు చక్రపాణి ఇంటి వద్ద నుంచి భారీ ర్యాలీగా సెంటరులోని చక్రపాణి విగ్రహం వద్దకు చేరుకొని పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వెంకట్రామ్ మాట్లాడుతూ కొల్లి చక్రపాణి ప్రజా నాయకునిగా సేవ చేశారన్నారు. నిత్యం సామాన్య ప్రజలకు అందుబాటులో ఉంటూ మోపిదేవి మండలంలో టీడీపీ బలోపేతానికి చక్రపాణి చేసిన కృషి చిరస్మరణీయం అన్నారు. పెదప్రోలు సర్పంచ్ పోలిమెట్ల ఏసుబాబు, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నడకుదుటి జనార్దన్ రావు, చక్రపాణి కుమారుడు కొల్లి మురళీ, దివి ఏఎంసీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు, చల్లపల్లి డీసీ చైర్మన్ నిడమానూరు దిలీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు మత్తుపదార్థాలకు బానిసకావొద్దు

ప్రజాశక్తి-కంకిపాడు : పెనమలూరు మండలం గంగూరులోని దనేకుల ఇంజనీరింగ్ కాలేజీలో డ్రగ్స్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ధనేకుల ఇంజనీరింగ్ కాలేజ్ ప్రిన్సిపల్ రవి అధ్యక్షత వహించిన ఈకార్యక్రమంలో ఈగల్ ఐజి రవికృష్ణ, కృష్ణా జిల్లా ఎస్పీ గంగాధర రావు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎస్పి గంగాధరరావు మాట్లాడుతూ డ్రగ్స్ కి బానిస అయ్యి విద్యార్థులు జీవితం పాడుచేసుకోవద్దని, మంచి నడవడకితో యువత నడవాలని అన్నారు. విద్యార్థులకు చదువుతోపాటు క్రమశిక్షణ కూడా అవసరమని, సమయం వృధా చేసుకోవద్దని సమాజంలో గుర్తింపు తెచ్చుకోవాలని ఆయన విద్యార్థులకు సూచించారు. ఐ జి ఆకే రవి కష్ణ మాట్లాడుతూ యువత

మాట్లాడుతున్న ఆకె రవికృష్ణ

డ్రగ్స్ కు బానిసవ్వకుండా ఉండాలని అన్నారు. ఒక్కసారి జైలుకెళ్తే జీవితం నాశనం అవుతుందని, .డ్రగ్స్ రహిత సమాజాన్ని స్థాపిద్దాదని అన్నారు. ఈ కార్యక్రమంలో గవర్నమెంట్ హాస్పిటల్ డాక్టర్ స్వరాజ్యలక్ష్మి, అధికారులు, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఆర్‌డిఒ స్వాతి

అపాయాలు సంభవించినప్పుడు అప్రమత్తంగా ఉండాలి : ఆర్‌డిఒ

ప్రజాశక్తి-మచిలీపట్నంరూరల్ : అనుకోని పరిస్థితులు సంభవించినప్పుడు ప్రతిఒక్కరూ అప్రమత్తంగా ఉండి భయాందోళనకు గురికాకుండా మనోధైర్యంతో జాగ్రత్తలు పాటించాలని మచిలీపట్నం ఆర్డిఓ కే స్వాతి వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు సిబ్బందికి సూచించారు. బుధవారం సాయంత్రం మచిలీపట్నం ఆర్‌డిఓ కే స్వాతి ఆధ్వర్యంలో మచిలీపట్నం మండలం తాళ్లపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో సివిల్ డిఫెన్స్ (పౌరుల రక్షణ) మాక్ డ్రిల్ కార్యక్రమం నిర్వహించారు. అపాయాలు సంభవించినప్పుడు పౌరులు ఏ విధంగా ప్రవర్తించాలి, ఏమేమి జాగ్రత్తలు పాటించాలి అనే విషయం పైన కొండపావులూరు ఎన్ డి ఆర్ ఎఫ్, బెల్,ఎన్సిసి సిబ్బంది వివరించారు.ముఖ్యంగా భవనాలు కూలినప్పుడు గాయపడిన బాధితులను నలుగురు లేదా ఇద్దరు ఎలా మోసుకెళ్లాలి నేరుగా చేసి చూపించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ జమ్మూ కాశ్మీర్‌లోని పెహల్గాం దుర్ఘటన నేపథ్యంలో అనుకోని పరిస్థితులలో గాల్లో నుండి దాడులు సంభవిస్తే ప్రజల ప్రాణాలను రక్షించుటకు, ఎటువంటి నష్టము లేకుండా భయాందోళనకు లోను కాకుండా ముందస్తుగా ఏమి చేయాలి అనే విషయం పైన మాక్ డ్రిల్ ఏర్పాటు చేశామన్నారు.ప్రతి ఒక్కరూ బాధ్యతగా జాగ్రత్తలు తెలుసుకొని మరో పదిమందికి సురక్షితంగా ఏ విధంగా ఉండాలో తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఆర్‌ఎఫ్ ఇన్స్పెక్టర్ కష్ణ అవతార్,జిల్లా విపత్తులు అగ్నిమాపక అధికారి ఏసురత్నం, జడ్పీ డిప్యూటీ సీఈవో కుమార్ కుమార్,సీఐ పరమేశ్వర్, ఎన్సిసి అధికారులు రహమతుల్లా, యాదవ్ బెల్ ప్రతినిధి రామకష్ణ. తహసీల్దారులు, రెవెన్యూ,వైద్య ఆరోగ్య, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

వాటర్ ప్లాంట్ ప్రారంభం

ప్రజాశక్తి-కోడూరు : ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీరు అందిస్తున్నట్లు నియోజకవర్గ యువ నాయకులు మండలి వెంకట్రామ్ అన్నారు. బుధవారం కోడూరు మండలం వి.కొత్తపాలెంలో గ్రామ పంచాయతీ సహకారంతో నాంది కమ్యూనిటీ ఐ ప్యూర్ సంస్థ వారు నూతనంగా ఏర్పాటు చేసిన ఏటీఎం తరహా వాటర్ ప్లాంటును బుధవారం వెంకట్రామ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వెంకట్రామ్ మాట్లాడుతూ పూర్తి స్థాయిలో శుద్ధి చేసిన నీటి వినియోగం ద్వారా నీటి సంబంధిత వ్యాధులు సంక్రమణ నిరోధించవచ్చు అన్నారు. నాంది కమ్యూనిటీ సంస్థ దేశంలోని ఏడు రాష్ట్రాల్లో 650కి పైగా వాటర్ ప్లాంట్లు, ఏపీ, తెలంగాణల్లో వందకు పైగా వాటర్ ప్లాంట్లు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ యలవర్తి నాంచారయ్య, జనసేన మండల నాయకులు పూతబోయిన కరుణ కుమార్, మాజీ సర్పంచ్ యలవర్తి వెంకటేశ్వరరావు, నీటి సంఘం అధ్యక్షులు రేపల్లె రవీంద్ర పాల్గొన్నారు.

విద్యార్థులకు డ్రాయింగ్ పోటీలు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా మండల కేంద్రమైన గుడ్లవలేరు గ్రేట్ టు శాఖ గ్రంథాలయం వద్ద విద్యార్థులకు వివిధ పోటీలను బుధవారం నిర్వహించారు. ఉదయం మన భారతీయ మహిళా ప్రధాని ఇందిరా గాంధీ జీవిత చరిత్రను గూర్చి వివరించారు. అనంతరం విద్యార్థులకు డ్రాయింగ్, క్యారమ్స్ పోటీలను నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులకు ముగింపు రోజు బహుమతులు అందిస్తామని గ్రంథాల అధికారిని టి వాణి తెలిపారు.

ఉపాధి కార్మికుడు మృతి



ప్రజాశక్తి-అవనిగడ్డ : మండల పరిధిలోని మోదుమూడి గ్రామానికి చెందిన ఉపాధి హామీ కూలి చందన నాగమల్లేశ్వరరావు (42) అకస్మాత్తుగా బుధవారం మృతి చెందాడు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం ఉదయం పంట బోదుల పూడికతీత పనులకు ఉపాధి హామీ కూలీలుగా భార్య భర్తలు ఇరువురు వెళ్లి వచ్చారు. విశ్రాంతి తీసుకుంటున్న కాసేపటికి నాగమల్లేశ్వరరావు ఆరోగ్యం బాగోలేదని చెప్పడంతో భార్య కుమారుడు అవనిగడ్డ ప్రభుత్వ వైద్యశాలకు హుటాహుటిన తరలించగా పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. మృతి చెందిన నాగమల్లేశ్వరరావుకు భార్య, ఇరువురు కుమార్తెలు, 10వ తరగతి చదివే ఓ కుమారుడు ఉన్నారు. పోస్టు మార్టం అనంతరం మృతదేహాన్ని బంధువులకు అప్పగించారు.

అలజడులు సృష్టించేలా మెసేజ్‌లు చేస్తే చర్యలు : ఎస్‌పి

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : దేశంలో అలజడులు సష్టించేలా మెసేజ్ ఫార్వర్డ్ చేస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ ఆర్ గంగాధరరావు హెచ్చరించారు. పాకిస్తాన్ పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో ఉద్వేషపూరితమైన సమాచారాన్ని సామాజిక మాధ్య మాల వేదికగా షేర్ చేసిన, పోస్ట్ చేసిన ఆడియో, వీడియో మెసేజ్ ల రూపంలో గ్రూపుల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టేలా వ్యవహరించిన అటువంటి వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఏదైనా మెసేజ్ ఫార్వర్డ్ చేసేముందు అది వాస్తవమైనదా కాదా నిర్ధారణ చేసుకున్న తర్వాతే గ్రూపుల్లో షేర్ చేయాలని అలా కాకుండా మెసేజ్లను ఫార్వర్డ్ చేస్తే గ్రూప్ అడ్మిన్లే బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు.అలా కాకుండా పోలీస్ వారి ఆదేశాలను మీరి అవాస్తవమైన, విద్వేషపూరితమైన మెసేజ్లను, ఆడియో, వీడియోలను షేర్ చేస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడానికి ఏమాత్రం వెనకాడమని హెచ్చరించారు.

విద్యుత్ విజిలెన్స్ అధికారుల తనిఖీలు

- రూ. 6,98,500 అపరాధ రుసుం వసూలు

ప్రజాశక్తి-ఉయ్యూరు : ఉయ్యూరు, పరిసర గ్రామాల్లో విద్యుత్ శాఖ విజిలెన్స్, అపరేషన్ విభాగ అధికారులు బుధవారం విస్తత తనిఖీలు నిర్వహించి అదనపులోడు వాడుతున్న వారితోపాటు, గ హేతర అవసరాలకు విద్యుత్ వినియోగిస్తున్న వారికి రూ. 6,98,500 అపరాధ రుసుం విధించారు. డీపీఈ జీఎం బి. విజయకష్ణ, ఆధ్వర్యంలో డీపీఈ ఈఈ సీహెచ్ వాసు, ఆపరేషన్ ఈఈ డి.కష్ణనాయక్, 30మంది అధికారులు, సిబ్బంది 35 బందాలుగా ఏర్పడి ఉయ్యూరు, గండిగుంట, ఎగినపాడు, నాగన్నగూడెం, ఆనందపురం, మూర్తిరాజుపా లెంలో విస్తతంగా తనిఖీలుచేశారు. అనుమతించిన కేటగిరీకి బదులు ఇతర కేటగిరీలో విద్యుత్ వాడుతున్న ఇద్దరికి రూ.6,500, అనుమతించిన లోడుకంటే అదనముగా విద్యుత్ వాడుతున్న 207 మందికి రూ.6,92,000 కలిపి రూ.6,98,500 అపరాధ రుసుము విధించినట్టు కష్ణనాయక్ తెలిపారు. ఈసందర్భంగా మాట్లాడుతూ విద్యుత్ సర్వీసుల తనిఖీలు భారత విద్యుత్ చట్టములకు లోబడి ఉంటాయని, మీటరుకు సీలు లేకుండా ఉండుట, ఉద్దేశపూర్వకంగా తొలగించుట, గాట్లుపెట్టుట వంటివి విద్యుత్ చౌ ర్యంగా నిర్ధారించి కేసులు నమోదుచేస్తామన్నారు. విద్యుత్ చౌర్యం సామాజిక నేరమని విద్యుత్ చౌర్యంపై ఫిర్యాదులపై ఫిర్యాదులపై పూర్తివివరాలతో 9440812091, 9440812363 నంబర్లకు నేరుగా కాని వాట్సప్ ద్వారా తెలుపవచ్చాని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. డీవై ఈఈలు జి.హేమకు మార్, పి.శివనాగేశ్వరరావు, ఎన్. సుబ్రమణ్యేశ్వరరావు, పి. శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

అల్లూరి సీతారామరాజుకు ఘన నివాళి

నివాళులర్పిస్తున్న జెసి, డిఆర్‌ఒ

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : అల్లూరి సీతారా మరాజు పోరాట స్ఫూర్తిని మనందరం ఆదర్శంగా తీసుకుని సమాజంలో అన్యాయానికి గురి అవుతున్న బాధితుల పక్షాన నిలబడాలని ఎస్పీ ఆర్ .గంగాధరరావు తెలిపారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు వర్ధంతిని పురస్కరించుకొని ఆర్.గంగా ధరరావు, అడిషనల్ ఎస్పీ అడ్మిన్ వి.వి నాయుడు , ఏఆర్ ఏఎస్పి సత్యనారాయణ తో కలిసి అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కొద్దిసేపు ఆయనను స్మరించుకుంటూ మౌనం వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు సాయుధ పోరాటం ద్వారానే భారత దేశానికి స్వతంత్రం సిద్ధిస్తుందని నమ్మారన్నారు. అలాగే అల్లూరి సీతారామరాజు వర్ధంతి సందర్భంగా బుధవారం కలెక్టరేట్ లోని మీటింగ్ హాల్ లో ఆయన చిత్రపటానికి జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ,డిఆర్‌ఓ చంద్రశేఖరరావులు పూలమాల వేసి నివాళులర్పించారు. ,ఈ కార్యక్రమంలో కలక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు. **ప్రజాశక్తి మొవ్వ :** మొవ్వ మండలం s అల్లూరి సీతారామరాజు 101 వ వర్ధంతి వేడుకలు క్షత్రియ సంఘం తరపున బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా బస్టాండ్ సెంటర్లో గల అల్లూరి సీతారామరాజు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గ్రామమాజీ సర్పంచ్ చిందా వీర వెంకట నాగేశ్వరరాజు(బుజ్జి),మహాళి నాగరాజు, కోసూరు వెంకట అప్పారావు, అబ్దుల్ సలాం పాల్గొన్నారు. అలాగే పెదముత్తేవి గ్రామంలోని అల్లూరి సీతారామరాజు విగ్రహానికి ఆ గ్రామ క్షత్రియ సంఘం తరపున యువకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

తడిసిన ధాన్యాన్ని పరిశీలించి మాట్లాడుతున్న సిపిఎం నాయకులు

ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలి : సిపిఎం

ప్రజాశక్తి - మైలవరం : అకాల వర్షాలకు ధాన్యం తడిసి నష్టపోయినరైతులను ఆదుకోవాలని తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని సిపిఎం మండల కార్యదర్శి సిహెచ్.సుధాకర్ డిమాండ్ చేశారు. మంగళవారం రాత్రి కురిసిన అకాల వర్షానికి చంద్రగూడెం, ఎఎంసిలో తడిసిన ధాన్యాన్ని సిపిఎం మండల కమిటీ సభ్యులు వజ్రాల వెంకటరెడ్డి రావుల సుబ్బారావులతో కలిసి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరుగాలం రైతు కష్టపడి పండించిన పంటను కొని నాథుడు లేకపోవడంతో అకాల వర్షాలకు వరి పంట తడిసిందని పెట్టిన పెట్టుబడులు కూడా రాక రైతు తీవ్రంగా నష్టపోతున్నాడని అన్నారు. కొనుగోలు చేయాల్సిన ప్రభుత్వం మీనమేషాలు లెక్కిస్తుండటంతో రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. ప్రభుత్వం స్పందించి ధాన్యానికి మద్దతు ధర(1750) కల్పించి కొనుగోలు చేయాలని లేని పక్షంలో సిపిఎం ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

నేటి నుండి సహకార, గ్రామీణ బ్యాంకు ఉద్యోగుల ఆందోళన

విజయవాడ : దీర్ఘకాలంగా పరిష్కారానికి నోచుకోని వేతన సవరణ సమస్యలు తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర సహకార గ్రామీణ బ్యాంకు ఉద్యోగుల ఐక్య కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో గురువారం నుండి ఆందోళనకు సిద్ధం అయ్యారు. (జాయింట్ ఫోరం ఆఫ్ డిసిసిబి ఎంప్లాయిస్ అసోసియేషన్స్) దేశ వ్యాపితంగా బ్యాంకింగ్ రంగంలో పనిచేస్తున్న జిల్లా, సహకార, గ్రామీణ బ్యాంకుల సిబ్బందికి గత 2022 నవంబర్ నుండి వేతన సవరణ జరగలేదని, సవరణ మీద జాతీయ బ్యాంకుల ఒప్పందాన్ని రాష్ట్రంలోని సహకార బ్యాంకులు అమలు చేయకుండా కాలయాపన చేస్తున్నారని 8 నుండి 11 వరకు నల్లబ్యాడ్జీలు ధరించి విధుల్లోకి వెళ్లడం, 12, 13,14లలో జిల్లా సహకార బ్యాంకు శాఖల ముందు ధర్నాలు అప్పాబ్కు సహాయ నిరాకరణ 16న చలో అప్పాబ్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎపి సెంట్రల్ కో ఆపరేటివ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కె.ఎస్.రవి కుమార్, కె.బాలాజీ ప్రసాద్ పేర్కొన్నారు. 16 తర్వాత భవిష్యత్తు కార్యాచరణ ఉంటుందని అన్నారు.

గ్రంథాలయ సంస్థ డైరెక్టర్‌కు పునర్వికాస ఉద్యమ వేదిక వినతి

విజయవాడ : ఇటీవల ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ పునర్వికాస ఉద్యమ వేదిక రాష్ట్రస్థాయి సదస్సులో చేసిన తీర్మానాలతో కూడిన వినతిపత్రాన్ని ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంస్థ సంచాలకులు కృష్ణమోహన్‌ను బుధవారం ఉదయం స్థానిక ఆత్మకూరులోని విద్యాభవన్‌లో ఉన్న ఆయన చాంబర్‌లో కలిసి ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ పునర్ వికాస ఉద్యమ వేదిక ప్రతినిధులు అందజేశారు. కృష్ణమోహన్ మాట్లాడుతూ ఈ వినతిపత్రంలోని విజ్ఞాపనలు పరిశీలించి రాష్ట్ర గ్రంథాలయ సంస్థ పక్షాన తీసుకోవాల్సిన చర్యల గురించి ఆలోచన చేస్తామన్నారు. ప్రతి సంవత్సరం రాజా రామ్మోహన్ రాయ్ ఫౌండేషన్ కలకత్తా వారి పుస్తకాల కొనుగోలు తాలూకా గ్రాంట్ విషయం చూడవలసిందిగా కూడా ఆయన దృష్టికి తీసుకు వెళ్ళారు. ఆయన ప్రభుత్వ పరంగా తీసుకోవాల్సిన అన్ని చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఆయనను కలిసిన వారిలో ఉద్యమ వేదిక కన్వీనర్ వల్లూరు శివప్రసాద్, కె.లక్ష్మయ్య, పల్లవి వెంకటనారాయణ, చలపాక ప్రకాష్, నానా పాల్గొన్నారు.

వినతిపత్రం అందజేస్తున్న వికాస ఉద్యమ వేదిక ప్రతినిధులు

బ్యాటరీ ట్రై సైకిళ్లు, వీల్‌చైర్లు పంపిణీ

ప్రజాశక్తి - నందిగామ : అలెంకో (ఆర్టిఫిషల్ లింబ్ కార్పొరేషన్) సంస్థ ద్వారా ట్రై సైకిళ్ల విత్ బ్యాటరీ, ట్రై సైకిళ్లు, వీల్ చైర్లను విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్, ఎంఎల్ఎ తంగిరాల సౌమ్య పంపిణీ చేశారు. బుధవారం పట్టణంలోని కెవిఆర్ కళాశాలలో నందిగామ నియోజకవర్గం 4 మండలాలు, నందిగామ పట్టణానికి చెందిన 167 మంది లబ్ధిదారులకు మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి, జనసేన సమన్వయకర్త తంబళ్లపల్లి రమాదేవి, కూటమి నాయకులు, అధికారులతో కలిసి ఐదు ఉపకరణాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపి కేశినేని చిన్ని మాట్లాడుతూ వికలాంగులకు ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందన్నారు. సౌమ్య మాట్లాడుతూ ఎంపి అలెంకో (ఆర్టిఫిషల్ లింబ్ కార్పొరేషన్) సంస్థ వారితో చర్చలు జరిపి అతికొద్ది సమయంలోనే లబ్ధిదారుల వినియోగ నిమిత్తం ఉపకరణాలను తీసుకురావడానికి ఎంతో కృషి చేశారని ఎంఎల్ఎ తంగిరాల సౌమ్య పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో ఉన్న కూటమి నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఉపకరణాలు అందజేస్తున్న ఎంపి చిన్ని, ఎంఎల్ఎ సౌమ్య

విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని వైసిపి నిరసన

ప్రజాశక్తి - నందిగామ : పెంచిన కరెంట్ ఛార్జీలు తగ్గించాలని వైసిపి ఆధ్వర్యంలో నందిగామ ట్రాన్స్ కో కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. నందిగామ వెఎంఎల్ డాక్టర్ మొండితోక జగన్మోహనరావు ఆదేశాల మేరకు వైసిపి ఆధ్వర్యంలో పార్టీ నాయకులు నందిగామ విద్యుత్ శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌కు పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలని వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ వేలాది రూపాయలు కరెంటు బిల్లులు కట్టలేక ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారన్నారు. కరెంటు చార్జీలు తగ్గిస్తామని, ట్రూ అప్ చార్జీలు ఎత్తివేస్తామని, అవసరమైతే వినియోగదారులే కరెంటు ఉత్పత్తి చేసుకుని అమ్ముకునేలా చేస్తామని ఎన్నికల ముందు చంద్రబాబు ,కూటమి పార్టీల నేతలు హామీలు ఇచ్చారు. కానీ, అధికారంలోకి రాగానే కరెంటు చార్జీలు భారీగా పెంచి పేదల నడ్డి విరిచే నిర్ణయాలు తీసుకున్నారని పేర్కొన్నారు. ప్రతి నెలా దాదాపు రూ.600 కరెంటు బిల్లు వచ్చే సాధారణ కుటుంబానికి కూడా కనీసంగా రూ.200కు పైగా అదనంగా బిల్లు వస్తూ దాదాపు రూ.800కు పైగా కట్టాల్సి వస్తోందన్నారు. చెల్లించాలంటూ నోటీసులు ఇస్తున్నారన్నారు. బిల్లులు కట్టని వారి ఇళ్లకు వెళ్లి కరెంటు మీటర్లు తొలగిస్తున్నారన్నారు. తక్షణమే ఎస్సీ, ఎస్టీలకు 200 యూనిట్ల ఉచిత కరెంటును పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నందిగామ పట్టణ, మండల కన్వీనర్లు మహమ్మద్ మస్తాన్, మంచాల చంద్రశేఖర్, జిల్లా అధికార ప్రతినిధి నెలకుదిటి శివానాగేశ్వరావు, వైస్ ఎంపిపి ఆకుల హనుమంతరావు, మున్సిపల్ వైస్ చైర్మన్ పాకాలపాటి కృష్ణ,పార్టీ నాయకులు పోతురాజు, పిల్లి జయరాజు,బుచ్చిరెడ్డి, గాడిపర్తి రామకృష్ణ, తోట అంజరావు, క్రిరి రవీంద్ర, స్టాలిన్, వల్లెపు రవి, కోలేటి సుబ్బారావు, పరిసే మళ్ళీ, వడ్డెల్లి శ్రీను,షేక్ సుభాని, సారథి, ఆవుల విజయ్, కౌన్సిలర్లు యాకుబ్‌బీ, కాలిక్, మహిళా నాయకులు, బండారు విజయలక్ష్మి,వల్లెపు లక్ష్మి, జొన్నలగడ్డ దుర్గా, మాడుగుల నాగమ్మ, వెంకట రత్నం, జ్యోతి పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ట్రాన్స్‌కో కార్యాలయం వద్ద నిరసన తెలుపుతున్న వైసిపి నాయకులు

రేషన్ కార్డులకు దరఖాస్తు చేసుకోండి : సత్యబాబు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : రేషన్ కార్డుల కోసం, కార్డుల్లో చేర్పులు మార్పులు చేసుకునేందుకు గత సంవత్సర కాలంగా ఎదురుచూస్తున్న ప్రజలకు ఎట్టకేలకు బుధవారం సచివాలయాల్లో అప్లికేషన్ తీసుకుంటున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన విషయాన్ని డివిజన్‌లో ఉన్న ప్రజలకు కార్పొరేటర్ బి.సత్యబాబు తెలిపారు. గత ప్రభుత్వం ఐటీ రిటర్న్స్ పేరుతో కరెంట్ బిల్లులు పేరుతో ఇంటి విస్తీర్ణం పేరుతో అర్హులైన పేదల రేషన్ కార్డులు తొలగించిందని ఈ ప్రభుత్వం అటువంటి పేదలకు వచ్చిన వెంటనే న్యాయం చేస్తుందని ఎదురుచూస్తున్నారని ఇప్పటికైనా ఆలస్యంగా ప్రకటించిన సచివాలయాల వద్ద సర్వర్ల సక్రమంగా పనిచేయక దరఖాస్తుదారులు నిరాశతో తిరుగుతున్నారని అన్నారు. ప్రభుత్వం కొత్తగా పెళ్లయిన వారికి మ్యారేజ్ సర్టిఫికెట్ పేరుతో ఇబ్బంది పెట్టకుండా విచారించి కొత్త రేషన్ కార్డులు మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అత్యోదయ రేషన్ కార్డులు 35 కిలోల బియ్యం వృద్ధులు వితంతువులు వికలాంగులకు మంజూరు చేయాలని కోరారు. ఈ పర్యటనలో స్థానిక నాయకులు సిహెచ్.రమణ అప్పలరాజు పాల్గొన్నారు.

ప్రజలకు అవగాహన కల్పిస్తున్న కార్పొరేటర్ సత్యబాబు

టైటిల్ ఎంపికకు కమిటీ నియామకం

ప్రజాశక్తి-విజయవాడ: అమరావతి నిర్మాణ పనులు పునఃప్రారంభమైన శుభతరుణంలో, రాజధానికి గేట్‌వే నగరమైన విజయవాడకు గుర్తింపు తెచ్చేందుకు నిర్వహిస్తున్న బ్రాండ్ ఇమేజ్ టైటిల్ పోటీలకు ప్రజల నుంచి అనూహ్య స్పందన లభించిందని, టైటిల్, ట్యాగ్‌లైన్ ఎంపికకు ప్రత్యేకంగా కమిటీ ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. చివరి అవకాశంగా ఔత్సాహికులు మే 10 వరకు తమ బ్రాండ్ టైటిల్, ట్యాగ్‌లైన్ ఎంట్రీలను మెయిల్ ఐడీకి పంపాలని కలెక్టర్ కోరారు. ఔత్సాహికులు వారి పేరు, చిరునామా, మొబైల్ నంబరును కూడా తెలియజేయాలన్నారు. విజయవాడ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయేలా సరైన బ్రాండ్ నేమ్, ట్యాగ్ లైన్‌ను సూచించి, ఎంపికైన వారికి నగరంలో సముచిత గుర్తింపు లభించేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఇలాంటి గౌరవాన్ని సొంతం చేసుకునే అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ ఔత్సాహికులు ఎంట్రీలు పంపాలని కోరారు.విజయవాడ భౌగోళిక, చారిత్రక, సాంస్కృతిక ఔన్నత్యాన్ని చాటిచెప్పేలా, నగరానికి ప్రత్యేక గుర్తింపు తెచ్చి దేశ, విదేశీ పర్యాటకులను ఆకర్షించే ఉద్దేశంతో బ్రాండ్ ఇమేజ్ టైటిల్ పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా టైటిల్, ట్యాగ్‌లైన్‌లను సూచించాలని ఔత్సాహికుల నుంచి ఎంట్రీలను ఈ-మెయిల్ ద్వారా పంపాలని కోరగా ఇప్పటివరకు 250కు పైగా ఎంట్రీల ద్వారా అద్భుతమైన టైటిళ్లను, ట్యాగ్‌లైన్లను ఔత్సాహికులు సూచించారన్నారు. మే 10 వరకు వచ్చిన ఎంట్రీలను క్షుణ్ణంగా పరిశీలించి, బ్రాండ్ ఇమేజ్ టైటిల్‌ను ఎంపిక చేసేందుకు ప్రత్యేక కమిటీని నియమించామన్నారు. కమిటీలో విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ చైర్మన్‌గా, జిల్లా సమాచార, పౌర సంబంధాల అధికారి సభ్య కన్వీనర్‌గా ఆంధ్రప్రదేశ్ హోటళ్ల అసోసియేషన్, ఏపీ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ఫెడరేషన్ ప్రతినిధులతో పాటు జిల్లా రెవెన్యూ అధికారి, జిల్లా టూరిజం అధికారి, ఎండోమెంట్స్ అసిస్టెంట్ కమిషనర్‌లను సభ్యులుగా నియమించినట్లు వివరించారు. పోటీలో విజేతకు ఆకర్షణీయ నగదు బహుమతులను అందించి, సత్కరించనున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు.

రవీంద్రనాథ్ ఠాగూర్ జయంతి

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : కొండపల్లి పట్టణ శాఖ గ్రంథాలయంలో జరుగుతున్న వేసవి విజ్ఞాన శిబిరంలో వేద పాఠశాల విద్యార్థులకు కథలు వినడం, పుస్తకాలు చదవడం పుస్తకాల సమీక్షలు, చెస్, క్యారమ్స్ వంటి ఆటలు, కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా బుధవారం విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్ జయంతి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జన విజ్ఞాన వేదిక జిల్లా ఉపాధ్యక్షులు పెట్ల కామేశ్వరరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా తెలుగు భాష అధ్యాపకులు ఎస్.నాగరాజు మాట్లాడుతూ రవీంద్రుని రచనలలో గీతాంజలి చాలా గొప్పదన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి డి.చంద్రశేఖర్, పి.ఆర్.కృష్ణారావు, విద్యార్థులు పాల్గొన్నారు.

యోగాపై అవగాహన

ప్రజాశక్తి - మైలవరం : వేసవి శిక్షణ శిబిరంలో భాగంగా మైలవరం శాఖ గ్రంథాలయంలో విద్యార్థులకు ఎల్‌బిఆర్ సిఇ కళాశాల యోగా మాస్టర్ ఎం.మాణిక్యాలరావు బుధవారం యోగాపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏకాగ్రత పెరగటానికి యోగానే సాధనమని, యోగాను ప్రపంచానికి పరిచయం చేసింది భారత దేశమేనని అన్నారు. యోగా వల్ల అనేక ఉపయోగాలున్నాయని ప్రతి ఒక్కరూ యోగా చేయాలని సూచించారు. కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది, పాఠకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

ఆలయానికి విరాళం

ప్రజాశక్తి - వత్సవాయి : మండలంలోని సుబ్బయ గూడెం గ్రామంలో నూతనంగా నిర్మించిన భావన్నారాయణ స్వామి దేవస్థానానికి అదే గ్రామానికి చెందిన గడ్డం నారాయణరావు మాస్టారు- పద్మ వసంత లక్ష్మి దంపతులు రూ.ఐదు లక్షలు కమిటీ సభ్యులకు విరాళంగా అందజేశారు. దాతలను కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మోడీ వెంకటేశ్వర ప్రసాద్, వెల్ది శ్రీనివాసరావు సత్యనారాయణ, వెల్ది ప్రభాకర్, అర్చకులు పరంకుశం బాలకృష్ణ మాచార్యులు పాల్గొన్నారు.

ఇంగ్లీష్ సిలబస్‌ను తగ్గించాలి

ప్రజాశక్తి - తిరువూరు : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 9, 10వ తరగతుల పాఠ్య పుస్తకాల్లో అమలవుతున్న ఇంగ్లీష్ సిలబస్ విద్యార్థులకు భారంగా ఉందని, గ్రామీణ ప్రాంత విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని సిలబస్‌ను తగ్గించడానికి కృషి చేయాలని జిల్లా విద్యా శాఖాధికారి యూ.వి.సుబ్బారావును బుధవారం విజయవాడలో ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ కన్వీనర్ ఎం.రాంప్రదీప్ వినతిపత్రం అందజేశారు. డిఇఒ కార్యాలయంలో సుబ్బారావును బుధవారం కలిసి వినతి పత్రం అందజేసి తిరువూరు మండల పరిధిలోని గానుగపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని కోరారు.

జిల్లా విద్యాశాఖాధికారికి వినతిపత్రం ఇస్తున్న రాంప్రదీప్

ప్రకృతి వ్యవసాయ ఫలితాలు అభినందనీయం

● జర్మన్ బృందం ప్రశంస

ప్రజాశక్తి-ఉయ్యూరు : ప్రకృతి వ్యవసాయ కార్యక్రమ అమలులో మహిళలు మార్గదర్శకులుగా వ్యవహరిస్తూ తమ కుటుంబ ఆరోగ్యాలతో పాటు, గ్రామ ప్రజల ఆరోగ్యం, నేల ఆరోగ్యం కాపాడుతూ నేల తల్లి సేవలో తరించడం అభినందనీయం అని జర్మన్ ప్రభుత్వ బ్యాంక్ కేఎఫ్‌డబ్ల్యూ దక్షిణ ఆసియా డైరెక్టర్ కారోలిన్ గాస్నర్ ప్రశంసించారు. బుధవారం జర్మన్‌కు చెందిన బ్యాంక్ "కే ఎఫ్ డబ్ల్యూ" ప్రతినిధి బృందం కృష్ణా జిల్లా ఉయ్యూరు మండలంలోని బోళ్లపాడు గ్రామంలో పర్యటించి ప్రకృతి వ్యవసాయ క్షేత్రాలను సందర్శించారు. రైతు సాధికార సంస్థ ద్వారా అమలు చేస్తున్న ప్రకతి వ్యవసాయ కార్యక్రమానికి ఆర్థిక సహాయం అందిస్తున్న కే ఎఫ్ డబ్ల్యూ బ్యాంక్ ప్రతినిధి బందం మధ్యంతర సమీక్ష, ఆర్థిక మద్దతు కొనసాగింపును పరిశీలించే క్రమంలో భాగంగా జిల్లాలో పర్యటించి వివిధ ప్రకతి వ్యవసాయ కార్యక్రమాలను పరిశీలించారు. ఈ బృందంలో కే ఎఫ్ డబ్ల్యూ ఇండియా ఆఫీసు నుంచి డైరెక్టర్ వోల్ఫ్ ముత్, న్యాచురల్ రిసోర్స్ మేనేజ్ మెంట్ సీనియర్ సెక్టార్ స్పెషలిస్ట్ సంగీత అగర్వాల్ కూడా ఉన్నారు. బృందం తొలుత బోళ్లపాడు గ్రామంలో సి. మోహన్ రావు వ్యవసాయ క్షేత్రంలో ఏపీసీఎన్ఎఫ్ (ఆంధ్ర ప్రదేశ్ ప్రజా భాగస్వామ్య ప్రకతి వ్యవసాయం) జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ పార్ధ సారధి నేతత్వంలో ప్రకతి వ్యవసాయ సార్వత్రిక సూత్రాలపై

ఏర్పాటు చేసిన చక్రం ను పరిశీలించారు. రైతు సాధికార సంస్థ ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్ టి. విజయ్ కుమార్ ప్రకతి వ్యవసాయ తొమ్మిది సార్వత్రిక సూత్రాలు రైతులకు, ప్రజల ఆరోగ్యానికి, పర్యావరణానికి ఎలాంటి ప్రయోజనాలు కలిగిస్తాయనే అంశాలను క్షుణ్ణంగా వివరించారు. బందం సభ్యులు సి. మోహన్ రావు, రైతు సాధికార సంస్థ సీనియర్ థిమాటిక్ లీడ్ లు తరు, సుధాకర్ , థిమాటిక్ లీడ్ సురేష్ , వ్యవసాయ శాఖ గన్నవరం డివిజన్ అసిస్టెంట్ డైరెక్టర్ సునీల్ పాల్గొన్నారు.

అంగన్‌వాడీ పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానం

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : కృష్ణా జిల్లా కలెక్టర్ అనుమతితో జిల్లాలో 8 ఐసిడియస్ ప్రాజెక్టలలోని అంగన్వాడి కేంద్రాల్లో 2 అంగన్వాడీ కార్యకర్త పోస్టులు, 1 మినీ అంగన్వాడి కార్యకర్త పోస్టులు, 51 అంగన్వాడి సహాయకురాలు పోస్టులు రోస్టర్ అనుసరించి భర్తీ చేయుటకు దరఖాస్తులు కోరుతున్నట్లు జిల్లా స్త్రీ శిశు సంక్షేమ, సాధికారిత అధికారిణి ఎం ఎస్ రాణి తెలిపారు. బందరు . బంటుమిల్లి సామర్లు గుడివాడ . కంకిపాడు . మువ్వ .గన్నవరం అవనిగడ్డ.అంగన్వాడి ప్రాజెక్టులలో ఖాళీలను భర్తీ చేయనున్నామన్నారు. కాబట్టి అర్హత గల అభ్యర్థులు సిడిపిఓ ఆఫీసులను సంప్రదించి ఈ నెల 17- లోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. అంగన్వాడి కార్యకర్త, మినీ అంగన్వాడి కార్యకర్త, మరియు అంగన్వాడి సహాయకురాలు పోస్టులకు గాను అభ్యర్థులు 21 నుండి 35 సంవత్సరములలోపు వయసు కలిగి ఉండి 10వ తరగతి ఉత్తీర్ణత పొంది, వివాహిత అయి ఉండాలన్నారు. మిగతా వివరాలకు సంబధిత ఐసిడియస్ కార్యాలయం అధికారులను సంప్రదించాలన్నారు.

యుజి ఆరో సెమిస్టర్ ఫలితాలు విడుదల

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ : కృష్ణా విశ్వవిద్యాలయ పరిధిలో అనుబంధ కళాశాలలకు సంబందించి యూ జి ఆరవ సెమిస్టర్ ఫలితాలను బుధవారం విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య కె రాంజీ విడుదల చేశారని పరీక్షల నియంత్రణాధికారి డా.పి. వీర బ్రహ్మచారి తెలిపారు. 5341 మంది రెగ్యులర్ విద్యార్థులు పరీక్షలు రాయగా 5287 మంది ఉత్తీర్ణత సాధించారన్నారు. ఉత్తీర్ణతా శాతం 98.99 శాతం, సప్లమెంటరీ విద్యార్థుల ఉత్తీర్ణతా శాతం 42.27 శాతం అని తెలిపారు. యూ జి అరవ సెమిస్టర్ సప్లమెంటరీ పునఃమూల్యాంకనం కొరకు దరఖాస్తు చేసుకొనేవారు ఈనెల 20వ తేదీలోపు వెబ్సైట్ లో సూచించిన రుసుమును చెల్లించి దరఖాస్తు చేసుకొనవచ్చని అన్నారు. పున: మూల్యాంకన పూర్తి వివరాలను వెబ్సైట్‌లో www.kru.ac.in పొందుపరచినట్లు తెలిపారు.

మెడికల్ సర్టిఫికెట్లు ఇవ్వాలని వినతి

వినతిపత్రం అందిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-మచిలీపట్నంఅర్బన్ : ప్రిఫరెన్షియల్ క్యాటగిరి ఉపాధ్యాయుల మెడికల్ సర్టిఫికెట్లు వెంటనే విడుదల చేయాలని కోరుతూ బుధవారం మచిలీపట్నం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డి .ఆశాలత కి వినతి పత్రం ఇచ్చినట్టు యుటిఎఫ్ ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ సుందరయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఏప్రిల్ 24, 25, 26 తేదీల్లో టీచర్ల బదిలీలీలకు సంబంధించి దివ్యాంగులు, అనారోగ్య సమస్యల వాళ్ళు మెడికల్ సర్టిఫికెట్ కోసం మచిలీపట్నం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో క్యాంపు నిర్వహించారు. కానీ నేటికీ వాటికి సంబంధించిన సర్టిఫికెట్లు విడుదల చేయక పోవడం పట్ల యు.టి.ఎఫ్ ఎన్టీఆర్ జిల్లా శాఖ తరపున అభ్యంతరం వ్యక్తం చేస్తూ వెంటనే మెడికల్ సర్టిఫికెట్లు విడుదల చేయాలని ఏ.సుందరయ్య డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా సహాధ్యక్షులు ఎం కష్ణయ్య , జిల్లా కార్యదర్శి డి. హరి ప్రసాద్ జగ్గయ్యపేట మండల అధ్యక్షుడు ఏ నరసింహారావు తదితరులున్నారు.

అవకతవకలపై విచారణ

● ప్రజాశక్తి కథనానికి స్పందన

ప్రజాశక్తి-తోట్లవల్లూరు : ఈనెల 5న ప్రజాశక్తిలో 'ఉపాధి కూలీల హాజరులో అవకతవకలు' అనే శీర్షిక ప్రచురితమైంది. దీనికి స్పందించిన అధికారులు బుధవారం బద్రిరాజుపాలెం సచివాలయం వద్ద ఉపాధి కూలీలను ఎంక్వైరీ చేశారు. గ్రామానికి చెందిన ఫీల్డ్ అసిస్టెంట్ కిరణ్ కుమార్ ఈనెల 5వ తేదీన మండల పరిషత్ కార్యాలయంలో కూర్చుని ఉపాధి కూలీల మస్టర్ రోల్ లో నిశాని అని ఉన్న పేర్లకు వేలిముద్రలు వేస్తూ వివాదాస్పదం సష్టించాడు. జిల్లా స్థాయి అధికారి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ అంబుడ్స్ మన్ పర్సన్ కె. వి.శ్రీనివాసరావు, ఎంపీడీవో రవికాంత్,టిపి విజయభాస్కర్ రెడ్డి, సర్పంచ్ కొక్కిలిగడ్డ హేమలత, కార్యదర్శి తావిర్యా ల ఆధ్వర్యంలో ఉపాధి కూలీలను పిలిపించి విచారణ చేశారు. ఫీల్డ్ అసిస్టెంట్లు తమకు సానుకూల కూలీలకే పని కల్పిస్తున్నారని కూలీలు తెలిపి రాతపూర్వకంగా

సంతకాలు సేకరిస్తున్న అధికారులు

అందించారు. ఎవరైతే పనిచేయాలనుకుంటున్నారో వారు నీలిరంగు డిమాండ్ పత్రాన్ని పూర్తిచేసి కార్యదర్శికి ఇస్తే అందరికీ పని కల్పిస్తామని, ఇకపై ఇటువంటి అవకతవకలు జరగకుండా చూస్తామని ఎంపీడీవో రవికాంత్ కూలీలకు తెలిపారు. కూలీలు చేసిన సంతకాలు, మస్టర్ రోల్ లోని సంతకాలు ఒకే విధంగా ఉన్నాయా లేదా అవకతవకలు జరిగాయా అనే నివేదికను ఉన్నతాధికారులకు పంపుతామని ఎంక్వయిరీ అధికారి శ్రీనివాసరావు తెలిపారు.

హామీల అమలులో ప్రభుత్వం విఫలం : వైసిపి

ప్రజాశక్తి - పామర్రు : రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం తుంగలో తొక్కిందని వైసిపి కృష్ణాజిల్లా రీజనల్ కోఆర్డినేటర్ వై.వి.సుబ్బారెడ్డి అన్నారు. పామర్రు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు కైలే అనిల్ కుమార్ తో కలసి వైఎస్ఆర్సిపి కార్యాల యంలో ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన

సమావేశంలో మాట్లాడుతున్న వైవి సుబ్బారెడ్డి

మాట్లాడారు. నియోజకవర్గంలోని రైతుల ఇబ్బందుల గురించి చర్చించడం జరిగిందని రైతాంగాన్ని ఆదుకోవడంలో కూడా ఈ ప్రభుత్వం పూర్తిగా విఫలం అయిపోయిందన్నారు. రాష్ట్రంలో ఎక్కడ ధాన్యం కొనే పరిస్థితి లేదు అన్నారు. అక్కడక్కడ కొన్నా మొక్కజొన్న, శనగ, మినుమురైతులకి గిట్టుబాటు ధరలు ఇవ్వడం లేదన్నారు. రైతు భరోసా కేంద్రాలు పెట్ట గత ఐదు సంవత్సరాలుగా తమ ప్రభుత్వం రైతుకు గిట్టుబాటు ధర ఇచ్చిందన్నరు.కూటమి ప్రభుత్వం స్పందించి రైతులను ఆదుకోవాలని గుంటూరు, ప్రకాశం జిల్లాలో అయితే పొగాకు రైతులు ఆత్మహత్యా చేసుకుని చనిపోయారన్నారు. ఎక్కడ చూసినా ఇసుక మట్టి దోపిడీ జరుగుతుంది ఏం జరుగుతున్నా అధికారులు కూడా పట్టించుకోని పరిస్థితి కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

గాలివాన బీభత్సం

ప్రజాశక్తి-తోట్లవల్లూరు : మంగళవారం రాత్రి మండలంలోని తోట్లవల్లూరు, వల్లూరిపాలెం, రొయ్యూరు, బొడ్డపాడు గ్రామాల్లో అకస్మాత్తుగా వచ్చిన గాలివాన బీభత్సం సృష్టించింది. లంకల్లోని మొక్కజొన్న, అరటి తోటలు నేల కొరిగాయి. 25 విద్యుత్ స్తంభాలు నేలకొరిగి విద్యుత్తు లైన్లు తెగిపడ్డాయి. కళ్లాల్లో ఆరబెట్టిన మొక్కజొన్న తడిసి రైతులు ఇబ్బంది పడ్డారు.

రేషన్‌కార్డుల్లో తప్పులను సరిదిద్దుకోవాలి : జెసి

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : కృష్ణాజిల్లాలోని పౌరులకు మరింత మెరుగైన సేవలను అందించే లక్ష్యాల కొనసాగింపుగా ఈ నెల ఏడో తేదీ నుండి జిల్లాలోని గ్రామ/ వార్డ్ సచివాలయాల ద్వారా బియ్యం కార్డుకు సంబంధించి పలు రకాల సేవలను ప్రారంభించామని జిల్లా జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ ప్రకటనలో తెలిపారు.

ప్రస్తుతం కృష్ణాజిల్లాలో ఉన్న 5.22 లక్షల బియ్యం కార్డులలో, 14.41 లక్షల మంది సభ్యులు ఉండగా, దాదాపు 95% మంది బియ్యం కార్డు లబ్దిదారుల ఇకెవైసి చేయించడం ద్వారా రేషన్ కార్డుల డేటాను శుద్ధి చేయడం జరిగిందన్నారు. కాబట్టి కొత్త బియ్యం కార్డుల జారీ,బియ్యం కార్డుకు సభ్యుల జోడింపు, బియ్యం కార్డు విభజన,బియ్యం కార్డు నుండి సభ్యుల తొలగింపు, బియ్యం కార్డు సరెండర్ ,బియ్యం కార్డులో చిరునామా మార్పు,బియ్యం కార్డులో తప్పు ఆధార్ సీడింగ్ దిద్దుబాటు ఈ సేవలు గతంలో ఆమోదించబడిన ప్రామాణిక క్రియా విధానాల ప్రకారం ఇతర శాఖల డేటాబేస్ లతో అనుసంధానం చేసి అందించబడతాయన్నారు.

రాష్ట్ర పురోగతిలో ఉన్నత విద్యాసంస్థలు ముఖ్యపాత్ర పోషించాలి : విసి

ప్రజాశక్తి మచిలీపట్నం రూరల్ : ఉన్నత విద్యాసంస్థలు రాష్ట్ర పురోగతిలో ముఖ్య పాత్ర వహించాలని కష్ణా విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య కె రాంజీ పిలుపునిచ్చారు. కష్ణా విశ్వవిద్యా లయంలో బుధవారం అన్ని యు జి కోర్సులకు చెందిన బోర్డ్ ఆఫ్ స్టడీస్ సభ్యులు, అధ్యక్షులతో జూమ్ మీటింగ్ ద్వారా సమావేశం నిర్వహించారు. గతంలో నలందా, తక్షశిల వంటి విశ్వ విఖ్యాత విశ్వవిద్యాలయాలను కలిగిన మన దేశం మళ్ళీ అటువంటి స్థాయిని అందుకోవాలని తెలిపారు. ఇందుకోసం విద్యార్డులు తమ సమీప గ్రామాలకు ప్రతి శనివారం వెళ్ళి వారిలో మమేకమై వారి సమస్యలను తెలుసుకోవాలనీ, అధికారులకు ప్రజలకు మధ్య వారధిగా వుండి తమ పరిజ్ఞానాన్ని ప్రజా ప్రయోజనం కోసం వినియోగించాలనీ తెలిపారు. అలాగే నెప్ - 2020 ను అనుసరించటంలో తాము సాధించిన ప్రగతిని లిఖిత పూర్వకంగా నమోదు చేసి మినిట్స్ లో పొందుపరచాలని తెలిపారు. రెండు మేజర్ కోర్సుల తో కూడిన యూ జి ప్రొగ్రాములను రూపొందించటం కోసం ప్రభుత్వం ఇప్పటికే ఒక కమిటీని నిమమించిందనీ, ఆ కమిటీ సిఫార్సులను వెలువరించిన తర్వాత మరొక సారి సమావేశమై, ఆ సిఫార్సులను ఆచరించే విధంగా చర్య తీసుకోవాలని ఆయన తెలిపారు.

ప్రతిరోజూ తాగునీరు అందించాలి : సిపిఎం

ప్రజాశక్తి మొవ్వ :మొవ్వ మండలంలో శివారు గ్రామాలకు మంచినీరు ఇబ్బందులు లేకుండా ప్రతిరోజు అందరికీ అందేలా చర్యలు తీసుకోవాలని సిపిఎం మొవ్వ మండల కార్యదర్శి శీలం నారాయణరావు డిమాండ్ చేశారు. కష్ణానది ఐలూరు నుండి పైపులైన్ ద్వారా వచ్చే తాగునీరు మండలంలో శివారు గ్రామాలకు రెగ్యులర్ గా రావటం లేదని , వేసవికాలం వలన ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. శివారు గ్రామాలు అయినా కాజా, పద్దారాయుడు తోట, నిడుమోలు, వీరాయిలంక, మంత్రి పాలెం, అవురుపూడి, తదితర గ్రామాలకు అందరికీ మంచినీరు సక్రమంగా అందించాలని కోరారు. అవసరమైతే ట్యాంకర్ల ద్వారా తాగునీరు అందించాలన్నారు.

సబ్సిడీపై పచ్చిరొట్ట విత్తనాలు

ప్రజాశక్తి - నందివాడ : రానున్న ఖరీఫ్ కి సంబంధించి పచ్చి రొట్ట విత్తనాలైన జీలుగ, జనుము 50శాతం రాయితీ తో రైతు సేవ కేంద్రాలలో అందుబాటులో ఉంచామని మండల వ్యవసాయ శాఖ అధికారి భానుప్రకాష్ తెలిపారు. జీలుగ 10 కేజీ 615, జనుము 10 కేజీ 545, ఇవే కాకుండా పచ్చి రొట్ట మిశ్రమ కిట్లు అందుబాటులో ఉన్నాయన్నారు.

చలివేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : వాసవి కన్యకా పరమేశ్వరి జయంతి పురస్కరించుకుని వాసవి విజయవాడ ఆధ్వర్యంలో సామరంగం చౌక్‌లో బుధవారం ఏర్పాటు చేసిన మజ్జిగ చలివేంద్రాన్ని పారిశ్రామిక ప్రముఖులు చిట్టూరి నాగేంద్ర ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చడాన్ని ఉన్నతమైన సేవా కార్యక్రమాలు వర్ణించారు. వాసవి మాత జయంతి సందర్భంగా బుధవారం ప్రత్యేకంగా మజ్జిగ పంపిణీ చేశారు. క్లబ్ అధ్యక్షులు చిట్టా అమర్ సుధీర్, కార్యదర్శి రామచంద్రరావు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

మజ్జిగ పంపిణీ

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : పట్టణంలోని బస్టాండ్ సమీపంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరిఅమ్మ జయంతి సందర్భంగా బుధవారం గెల్లా వైకుంఠం లక్ష్మీకాంతమ్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ గెల్లా పూర్ణచంద్రరావు, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ తుమ్మేపల్లి నరేంద్ర రావు, ఆర్యవైశ్య నాయకులు చౌడవరపు జగదీష్, రేపాల కాంతారావు, వార్డు కౌన్సిలర్ నూకల సాంబ శివరావు, మహంకాళి అనిల్ కుమార్, మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్, కొండ తదితరులు పాల్గొన్నారు.

దేవాలయ భూములకు 9న వేలం

ప్రజాశక్తి - నందిగామ : మండలంలోని దాములూరు కూడలి చెన్నకేశవ స్వామి, వీరులపాడు మండలం జయంతి రామలింగేశ్వర స్వామి ఆలయాలకు చెందిన భూములకు ఈనెల 9న టెండర్ కం బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు ఆలయాల ఈఓ నారాయణ నరసింహమూర్తి ఒక ప్రకటనలో తెలిపారు. నందిగామ మండలం దాములూరు కూడలి గ్రామంలో చెన్నకేశవ స్వామి ఆలయా ప్రాంగణంలో మధ్యాహ్నం మూడు గంటలకు య.7.26 సెంట్లు భూమికి వీరులపాడు మండలం జయంతి గ్రామంలో శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో ఉదయం 10 గంటలకు య15.26 సెంట్ల వేలం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆయా గ్రామాలలోని దేవాలయాల్లో జరిగే స్వామి వారి భూముల కౌలు భూముల బహిరంగ వేలం పాటలో ఆసక్తిగల రైతులు పాల్గొనాలని కోరారు.

మల్కాపురం సర్పంచ్ పుల్లారావు మృతి

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : మండలంలోని మల్కాపురం గ్రామ సర్పంచ్ అంభోజి పుల్లారావు (జాన్) (45) బుధవారం హైదరాబాదులోని నిమ్స్ హాస్పిటల్ చికిత్స పొందుతూ మృతి చెందాడు. గత 6 రోజుల క్రితం అనారోగ్యంతో హైదరాబాదులో నిమ్స్ హాస్పటల్‌లో చేరిన పుల్లారావు బుధవారం చికిత్స పొందుతూ మృతి చెందడంతో గ్రామంలో విషాదఛాయలు నెలకొన్నాయి. గత 2021 సంవత్సరంలో జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్‌గా పుల్లారావు భార్య అంభోజీ మణి గెలుపొందారు. సర్పంచ్‌గా గెలిచిన సంవత్సరంలోపే అనారోగ్యంతో మణి మృతి చెందారు. ఆ తర్వాత ఆమె భర్త అంభోజి పుల్లారావు (జాన్) గ్రామ సర్పంచిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సర్పంచ్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకున్న అనతి కాలంలోనే ఇలా జాన్ మృతి చెందడం పట్ల గ్రామస్తులు, బంధువులు, మిత్రులు విచారం వ్యక్తం చేస్తున్నారు. మృతదేహాన్ని హైదరాబాద్ నిమ్స్ హాస్పటల్ నుండి మల్కాపురం గ్రామానికి తరలిస్తున్నారు. మృతుడు జాన్‌కు తల్లి, ఇద్దరు కుమారులున్నారు.

క్విజ్ పోటీలు

ప్రజాశక్తి - తిరువూరు : భారతదేశ జాతీయ గీత రచయిత, నోబెల్ బహుమతి గ్రహీత రవీంద్రనాథ్ ఠాగూర్ 164వ జయంతి స్థానిక ప్రథమ శ్రేణి గ్రంథాలయంలో బుధవారం తిరువూరు రచయితల సంఘం ఆధ్వర్యంలో జరిగింది. సంఘ అధ్యక్షురాలు ఉయ్యూరు అన సూయ ఠాగూర్ చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళు లర్పించి ఆయన జీవిత విశేషాలను విద్యా ర్థులకు వివరిం చారు. అనం తరం విద్యా ర్థులకు రవీంద్రనాథ్ జీవిత విశేషాల మీద క్విజ్ నిర్వహించి బహుమతులందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయాధికారి కె.పద్మావతి, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఠాగూర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

యోగా టీచర్లకు సత్కారం

పజాశక్తి వత్సవాయి : లండన్‌కు చెందిన ప్రపంచ రికార్డు యూనియన్ వారిచే గుర్తింపు పొందిన జగ్గయ్యపేట, కొణకంచికి చెందిన ఇద్దరు యోగా టీచర్లను బుధవారం స్థానిక ఎంఎల్ఎ శ్రీరాం రాజగోపాల్ తాతయ్య సత్కరించారు. ఈ ఇరువురు ఏప్రిల్ 7న అరకులో జరిగిన ప్రపంచ రికార్డు 108 నిమిషాల్లో 108 సూర్య నమస్కారాల కార్యక్రమంలో జగ్గయ్యపేట వాసులు సిరిపిరెడ్డి లీలావతి, కొణ కంచికి చెందిన కన్నేటి అశ్విని పాల్గొన్నారు. శ్రీ పతంజలి శ్రీనివాస్ అధ్వర్యంలో 21,850 మంది గిరిజన విద్యార్థులతో కలిసి వీరు కూడా అరకు వేదిక అక్కడి ప్రభుత్వ జిల్లా యంత్రాంగం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాలుపంచుకున్నారు. ఈ సందర్భంగా దక్కిన గుర్తింపు నేపథ్యంలో వారిని అభినందించారు. కార్యక్రమంలో కరణం ఉగేంద్ర పిళ్ళై పాల్గొన్నారు.

పదిలో ప్రతిభ చూపిన విద్యార్థులకు విమాన ప్రయాణం

విమాన ప్రయాణం చేస్తున్న విద్యార్థులతో ఎంఎల్ఎ సౌమ్య

ప్రజాశక్తి - నందిగామ : పేద, సామాన్య, మధ్య తరగతి ప్రజలకు విమాన ప్రయాణం ఒక కల నెరవేరునట్లు ప్రభుత్వ విప్, నందిగామ ఎంఎల్ఎ తంగిరాల సౌమ్య పేర్కొన్నారు. నందిగామ పట్టణం కాకాని నగర్‌లో ఇటీవల వెలువడిన పదో తరగతి పరీక్షా ఫలితాల్లో నియోజకవర్గ పరిధిలో ఉత్తమ ప్రతిభను కనబరిచిన విద్యార్థులు వెంకట నాగ శ్రీ సాయి కంచికచర్ల (587), స్పందన వెంకట నాగ శ్రీ కంచికచర్ల (584), యశస్విని ముప్పాళ్ళ (583), అనూష తోటరావులపాడు (577), గూడూరు గణేష్ రెడ్డి అల్లూరు (573), సిరి వేరు నవ్య వెల్లంకి (570)లను తల్లిదండ్రులు, విద్యాశాఖ అధికారులు, మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి, కూటమి నాయకులు కలిసి ఏపీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య సన్మానించారు. ఆమె మాట్లాడుతూ ప్రపంచంలో అతి కొద్ది మంది చదువుకునే స్టాన్ఫోర్డ్ యూనివర్సిటీలో చదువుకున్న రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు ఆధ్వర్యంలో విద్యాశాఖ ఏ విధంగా ఆధునికంగా పరుగులు పెడుతోందో చూశామని తెలిపారు. ఇటీవల వెలువడిన పదో తరగతి ఫలితాల్లో నియోజకవర్గంలోని టాప్ ఫైవ్ విద్యార్థులకు బహుమతిగా విమాన ప్రయాణం చేయిస్తున్నట్లు తెలిపారు.

అగ్ని ప్రమాదాలపై మాక్ డ్రిల్

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ మండలం గాంధీ సెంటర్‌లో బుధవారం నందిగామ రెవిన్యూ డివిజనల్ అధికారి కె.బాలకృష్ణ అధ్యక్షతన ఫైర్ సిబ్బందితో విప్పత్తుల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రతల గురించి మాక్ డ్రిల్ నిర్వహించారు. ఈ మోక్ డ్రిల్‌లో ఫైర్ సిబ్బంది అగ్ని ప్రమాదాలు, వరదలు, ఇతర విపత్తుల సమయలో ప్రజలు ముందుగా తీసుకోవాల్సిన జాగ్రతల గురించి అవగాహన కల్పించారు. అగ్ని ప్రమాద నివారణ పద్ధతులు- చర్యల గురించి వివరించారు. అగ్ని ప్రమాదం జరిగిన వెంటనే 101కి సమాచారం అందించాలని కోరారు. వరదల సమయంలో ముందుగా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించారు. ప్రమాదం జరిగితే ముందుగా పాటించవలసిన చర్యల గురించి తెలిపారు. విపత్తుల సమయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాల్సిన అంశాలపై విస్తృతంగా ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో నందిగామ ఫైర్ ఆఫీసర్ రమేష్, నందిగామ తహశీల్దార్ సురేష్, నందిగామ మున్సిపల్ కమిషనర్ ఇవి రమణబాబు, ఎంపిడిఒ శ్రీనివాసరావు, నందిగామ, సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

20న సమ్మె, గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయండి

ఎ.కొండూరులో బైక్ ర్యాలీగా ఉపాధి కార్మికుల వద్దకు చేరుకున్న వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు

ప్రజాశక్తి - ఎ. కొండూరు : జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పరిరక్షణ కోసం, నాలుగు లేబర్ కోడ్‌లకు వ్యతిరేకంగా, రైతాంగ సమస్యల పరిష్కారం కోసం ఈనెల 20న దేశవ్యాప్త సమ్మె, గ్రామీణ బంద్ కార్యక్రమంలో వ్యవసాయ కూలీలు, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కార్మికులు, రైతులు,కార్మికులు,అన్ని వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరుతూ బుధవారం వ్యవసాయ కార్మిక సంఘం బృందం కూలీ పని ప్రదేశాల వద్ద బైక్ యాత్ర నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఎ.కొండూరు మండలం కంభంపాడు, కోడూరు, మారేపల్లి, గొల్లమందల, ఎ.కొండూరు తండా తదితర గ్రామాల్లో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పని ప్రదేశాల దగ్గరకు వెళ్లి కూలీల సమస్యలడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి కోట కళ్యాణ్ మాట్లాడుతూ ప్రభుత్వం ఉపాధి హామీకి 2.5 లక్షల కోట్ల నిధులు కేటాయించాలని, సంవత్సరానికి 200 రోజుల పని దినాలు కల్పించాలని, రోజుకు కనీస వేతనం రూ. 600 ఇవ్వాలని, ఆధారిత చెల్లింపును నిలిపివేయాలని, పట్టణ ప్రాంతాల్లో ఉపాధి హామీ పనులను ప్రారంభించాలని, పని ప్రదేశంలో మౌలిక వసతులు కల్పించాలనే డిమాండ్ తో నిర్వహిస్తున్న సమ్మెను ప్రజలు జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు వి.నాగరాజు, ఉపాధ్యక్షుడు పానెం ఆనందరావు, జిల్లా కమిటీ సభ్యులు భుక్యా జమలమ్మ, సోనీ, రుక్మిణి భుక్యామురళీ కృష్ణ వివిధ గ్రామాల మేట్లు వెంకటేశ్వరరావు, ఎం.నాగలక్ష్మి, దుర్గారావు, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

లేబర్ కోడ్స్ రద్దు చేసి ఆశాలను పర్మినెంట్ చేయాలి

వత్సవాయి : ప్రభుత్వ రంగ సంస్థ ప్రైవేటీకరణ ఆపాలని చట్టపరమైన సౌకర్యాలు కల్పించాలని సిఐటియు మండల కార్యదర్శి బి.రాము డిమాండ్ చేశారు. మే 20న జరగబోయే జాతీయ సమ్మె పాల్గొంటామని తెలియజేస్తూ వత్సవాయి మెడికల్ ఆఫీసర్ డా.హర్షిదకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు జి.నాగేశ్వరి జి.ఉమా, మేరమ్మ, జానకి, శైలజా, సూర్యకుమారి, రమాదేవి, అరుణా, లలిత తదితరులు పాల్గొన్నారు.

వత్సవాయిలో వినతిపత్రం అందజేస్తున్న ఆశాలు

నగరంలో అల్ట్రా-మోడరన్ లాజిస్టిక్స్ స్టోర్ ప్రారంభం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ప్రముఖ సరఫరా చైన్, లాజిస్టిక్స్ కంపెనీ అయిన సేఫ్ ఎక్స్ప్రెస్, విజయవాడలో తమ అత్యాధునిక లాజిస్టిక్స్ స్టోర్‌ను ప్రారంభించినట్లు సంస్థ ప్రతినిధి ఎం.కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా స్టోర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలను తెలిపారు. ఏలూరు రోడ్ ఎనికేపాడు వద్ద ఏర్పాటు చేసినట్లు తెలిపారు. విజయవాడలో ఉన్న ఈ సౌకర్యం, ఈ ప్రాంతంలో లాజిస్టిక్స్ మౌలిక సదుపాయాలను మెరుగుపరచడంలో ఒక ముఖ్యమైన ముందడుగును సూచిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సేఫ్ ఎక్స్ ప్రెస్ నుండి సీనియర్ ఉన్నతాధికారులు ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరయ్యారు.

వ్యక్తి అనుమానాస్పద మృతి

ప్రజాశక్తి - వత్సవాయి : ఓ వ్యక్తి అనుమానాస్పద స్థితిలో ఉరేసుకొని మృతి చెందిన సంఘటన మండలంలోని నవ పేట గ్రామంలో చోటు చేసుకుంది. పెనుగంచిప్రోలు మండలం నవాబుపేట గ్రామ కోల్డ్ స్టోరేజ్ పక్కనే ఉన్న ఐరన్ యార్డ్ కంపెనీలో ఉరి వేసుకుని ఒక వ్యక్తి అనుమానాస్పదంగా మృతి చెందాడు. ఘటనా స్థలం వద్దకు చేరుకున్న పోలీసులు విచారణ చేపట్టారు. మృతికి గల కారణాలు తెలియాల్సి ఉంది. మృతదేహాన్ని జగ్గయ్యపేట మార్చురీకి తరలించారు.

సంబరాలు నిర్వహిస్తున్న న్యాయవాదులు

సంబరాలు

ప్రజాశక్తి - నందిగామ : పహల్గామ్ దాడికి ప్రతికారంగా ఆపరేషన్ సింధు లో భాగంగా భారత్ సైన్యం 100 మంది పాక్ ఉగ్రవాదులను మట్టు పెట్టడాన్ని హర్షిస్తూ బుధవారం నందిగామ లో పలువురు న్యాయవాదులు స్వీట్లు పంచుతూ సంబరాలు చేశారు. రథం సెంటర్ నుండి గాంధీ సెంటర్ వరకు ర్యాలీ నిర్వ హించారు. జిందాబాద్ ఇండియన్ ఆర్మీ అంటూ జాతీయ జెండాలు పట్టుకొని ర్యాలీ నిర్వహించి బాణాసంచా కాల్చి స్వీట్స్ పంపిణీ చేశారు.

కొనసాగుతున్న వేసవి శిక్షణా తరగతులు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: పట్టణంలోని గ్రేడ్ 1 శాఖా గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన తరగతులలో భాగంగా బుధవారం ఉదయం 8 గంటల నుండి విద్యార్థులచే కథలు పుస్తకాలు చదివించి వారు చదివిన పుస్తకాల్లో కథలను చెప్పించడం, న్యూస్ పేపర్ చదివించడం చేశారు. అనంతరం ఉపాధ్యాయులు ఎన్.దాసుచే మ్యాథమెటిక్స్ పజిల్స్, టేబుల్స్ విద్యార్థులతో చెప్పించారు. తదుపరి బిడిసి మల్లికా విద్యార్థులకు పేపర్ క్రాఫ్ట్‌లో బొకే తయారు చేసే విధానం నేర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి ఆలేటి ప్రభ, గ్రంథాలయ సిబ్బంది జె శ్యామల, రమేష్, రాము. పాల్గొన్నారు.

కార్యకర్తల సమస్యల పరిష్కారానికి కృషి : మంత్రి వాసంశెట్టి

అవనిగడ్డలో మాట్లాడుతున్న మంత్రి వాసంశెట్టి సుభాష్

ప్రజాశక్తి-అవనిగడ్డ : కార్యకర్తలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని జిల్లా ఇన్చార్జి మంత్రి వాసంశెట్టి సుభాష్ హామీ ఇచ్చారు. బుధవారం అవనిగడ్డ నియోజకవర్గం టిడిపి విస్తృతస్థాయి సమావేశం కోడూరు రోడ్ లోని ఏ కన్వెన్షన్ సెంటర్లో జరిగింది. టిడిపి జిల్లా అధ్యక్షులు ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ళ నారాయణరావు తో కలసి మంత్రి సుభాష్ పాల్గొన్నారు. పార్టీ ముఖ్య నేత లు కార్యకర్తల నుంచి ప్రధాన సమస్యలు అడిగి తెలుసుకున్నారు .ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ నియోజకవర్గంలో పార్టీ కార్యకర్తలకు నాయకులకు బాధ చెప్పుకునేందుకు ఎవరూ లేరని కార్యకర్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని ఈ విషయాన్ని ఇప్పటికే సీఎం చంద్రబాబు నాయుడు దష్టికి తీసుకెళ్ళానన్నారు. ఈ నెలాఖరులోపు పార్టీ అవనిగడ్డ నియోజకవర్గానికి ఇన్చార్జి నియమిస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా సి డి సి మాజీ ఛైర్మన్ రావి నాగేశ్వరరావు ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పంట నష్టం సంభవిస్తే దానిని అధికారులు ఎవరు నమోదు చేయలేదని దీనితో రైతులు నష్టపోయే పరిస్థితి ఏర్పడిందని ఆందోళన వ్యక్తం చేస్తూ మంత్రి దష్టికి తీసుకు వెళ్లారు. దీనిపై ఉన్న అధికారులతో చర్చించి పంట నష్టం జరిగిన ప్రతి ఒక్కరికి న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్ష కార్యదర్శులు యా సం చిట్టిబాబు, కర్ర సుధాకర్, నియోజకవర్గ పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావు, ఎన్నారై టిడిపి నియోజకవర్గ నాయకులు బో బ్బా గోవర్ధన్, జిల్లా మహిళా అధ్యక్షురాలు తలసిల స్వర్ణలత ,జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు మాచవరపు ఆదినారాయణ పాల్గొన్నారు

గుడివాడ నియోజకవర్గంలో సమస్యలు పరిష్కరించాలని మంత్రులకు వినతి

ప్రజాశక్తి-గుడివాడ : ఎంతో ప్రాముఖ్యత కలిగిన కష్ణాజిల్లాను మరింత అభివృద్ధి చేస్తామని ఇన్చార్జి మంత్రి వాసంశెట్టి సుభాష్, మంత్రి కొల్లు రవీంద్రలు అన్నారు. బుధవారం స్థానిక గుడివాడ ఆఫీసర్స్ క్లబ్లో కష్ణాజిల్లాలోని నియోజకవర్గాల అభివద్ధిపై ఇంచార్జ్ మంత్రి వాసంశెట్టి సుభాష్, మంత్రి కొల్లు రవీంద్ర నేతత్వంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశంలో గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్‌రాజా, పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్‌లు పాల్గొని తమ నియోజకవర్గాల్లోని సమస్యలు మంత్రుల దృష్టికి తీసుకువచ్చారు. గుడివాడ నియోజకవర్గంలో రోడ్లు, కాల్వలు, ఇతర ప్రధాన సమస్యలను మంత్రుల దష్టికి తీసుకువచ్చిన ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, నియోజక ´వర్గంలో ఆక్వా రైతుల ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించారు. గుడివాడ ప్రాముఖ్యతను దష్టిలో ఉంచుకొని నియోజకవర్గంలో సమస్యలను పరిష్కరిం చడమే కాకుండా అభివద్ధికి నిధులు మంజూరు అయ్యేలా మంత్రులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఎన్టీఆర్ స్టేడియం కమిటీ వైస్ ఛైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, టిడిపి నాయకులు పిన్నమనేని బాబ్జి, జనసేన ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్ పాల్గొన్నారు.

పిఎం సూర్యఘర్‌పై అవగాహన

ప్రజాశక్తి-పమిడిముక్కల : పీఎం సూర్యాగార్ ద్వారా ప్రతి ఒక్క ఇంటిలో విద్యుత్ వెలుగులు నింపాలని పమిడిముక్కల ప్రత్యేకాధికారి ఎం.ఎన్ రాణి అన్నారు. బుధవారం మండలంలోని ఎంపిడిఒ కార్యాలయంలో గ్రామ కార్యదర్శులతో సమావేశం నిర్వహించి ఆమె మాట్లాడారు. సూర్య ఘర్‌ను ప్రతిఒక్కరికీ అర్థమయ్యే విధంగా తెలియ జేయాలన్నారు. అనంతరం తాడింకి గ్రామంలో పర్యటించి తడి చెత్త పొడి చెత్త వేరు చేయడం, పన్నులు వసూళ్ళు, పరశుభ్రత గురించి వివరించారు. ఎండిఒ వెంకటేశ్వరరావు, ఏపిఎం వెంకటేశ్వర్లు, కరెంటు శ్రీనివాస్, కార్యదర్శి స్వామి, అశ్విని, భవాని పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి-అవనిగడ్డ : వాసవి మాత జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ అవనిగడ్డ విభాగం ఆధ్వర్యంలో కొల్లిపర బదిలీ వెంకటనారాయణ మెమోరియల్ సమస్త సంయుక్త ఆధ్వర్యంలో అవనిగడ్డ బస్టాండ్ సెంటర్లో శారద మెడికల్ స్టోర్ ఎదురుగా చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ చలివేంద్రాన్ని నియోజకవర్గ యువ నాయకులు మండలి వెంకట్ రామ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వాసవి మాత చిత్రపటానికి పూలమాలల తో అలంకరించి పూజలు చేశారు. అనంతరం బాటసారులకు మజ్జిగ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ అవనిగడ్డ విభాగం అధ్యక్షులు కొల్లిపర రాధాకష్ణ, ఉపాధ్యక్షులు విశ్వం శెట్టి శ్రీనివాస్, కార్యదర్శి కోడూరు పవన్ కుమార్ పాల్గొన్నారు.

మజ్జిగ పంపిణీ చేస్తున్న దృశ్యం

అక్రమ నిర్మాణం అడ్డగింత

ప్రజాశక్తి మోపిదేవి : మోపిదేవి మండలం లోని కోక్కిలిగడ్డ పంచాయతీ శివారులో ఉన్న పదవ నెంబరు సాగునీటి కాలువ గట్టుపై నిర్మిస్తున్న అక్రమ నిర్మాణాన్ని రెవెన్యూ, పంచాయతీ ఉద్యోగులు బుధవారం సమిష్టిగా నిలుపుదల చేశారు . పదవ నెంబరు కాలువ నుండి రైతులకు వెళ్లే పంటబోదుకు మధ్యలో ఉన్న కొంతమేర స్థలాన్ని గ్రామానికి చెందిన ఓ వ్యక్తి ఆక్రమించుకొని పక్కా కట్టడాన్ని నిర్మించేందుకు సిద్ధమవగా కొందరు గ్రామపంచాయతీ, రెవెన్యూ అధికారుల దష్టికి తీసుకు వచ్చారు. తాసిల్దార్ మేడపాటి శ్రీవిద్య ఆదేశాలతో రెవెన్యూ ఉద్యోగులు వెళ్లి పక్క కట్టడాన్ని నిలుపుదల చేయాల్సిందిగా ఆక్రమణదారుడికి తెలియజేశారు. పక్కా కట్టడాన్ని నిలుపుదల చేసి సిమెంటు స్తంభాలతో కట్టడం నిర్మించేందుకు ప్రయత్నించగా మరోసారి సచివాలయ ఉద్యోగులు, పంచాయతీ, రెవిన్యూ సిబ్బంది సంయుక్తంగా వెళ్లి కట్టడాన్ని పూర్తిగా నిలుపుదల చేయాల్సిందిగా ఆక్రమణదారుకు సూచించారు.

సిద్ధార్థ ఇంజినీరింగ్ ప్రవేశ పరీక్షా ఫలితాలు విడుదల

ప్రజాశక్తి-కంకిపాడు : పెనమలూరు మండలం కానూరులోని సిద్ధార్థ అకాడమీ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ (డీమ్డ్ యూనివర్సిటీ) అండర్ గ్రాడ్యుయేట్ ఇంజినీరింగ్ ప్రోగ్రాంల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన సిద్ధార్థ ఇంజినీరింగ్ ప్రవేశ పరీక్ష-2025 ఫలితాలను బుధవారం విడుదల చేశారు. సిద్ధార్థ అకాడమీ కార్యదర్శి, పి.లక్ష్మణరావు ఫలితాలు విడుదల చేసి ,విజయం సాధించిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ ప్రవేశ పరీక్ష ఫలితాల్లో మొదటి ర్యాంక్‌ను ఎం.రేశ్మశ్రీ, రెండో ర్యాంక్‌ను అబ్దుల్ కౌసర్, మల్లినేని మణి తేజ మూడో ర్యాంకు సాధించారన్నారు. ఉత్తమ ర్యాంకులు పొందిన విద్యార్థులకు వందశాతం వరకు ట్యూషన్ ఫీజు, స్కాలర్షిప్ అందుకుంటారని అన్నారు. సిద్ధార్థ అకాడమీ అధ్యక్షులు ఎం.రాజయ్య మాట్లాడుతూ సిద్ధార్థ అకాడమీ అన్ని వర్గాల ప్రతిభావంతులైన విద్యార్థులకు నిష్పక్షపాతంగా ప్రవేశాలు, స్కాలర్షిప్ల ద్వారా గుణాత్మక విద్యను అందిస్తుందన్నారు. ఈ ప్రవేశ పరీక్షాలో వచ్చిన ర్యాంక్ ఆధారంగా అడ్మిషన్ కౌన్సెలింగ్ ఈనెల 12 నుండి ప్రారంభం కానుందన్నారు. వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ పి.వెంకటేశ్వరరావు, ప్రో వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఏ.వి.రత్న ప్రసాద్, డైరెక్టర్ ప్రొఫెసర్ బి. పాండురంగ రావు, డీన్- అడ్మిషన్స్, స్టుడెంట్ అఫైర్స్ ప్రొఫెసర్ జి. ఎన్. స్వామి పాల్గొన్నారు.

చెరువులను తలపిస్తున్న రహదారులు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : బుధవారం ఉదయం కురిసిన భారీ వర్షానికి మండలంలోని పలు గ్రామాల్లో రోడ్లు నీటితో నిండిపోయాయి. గుడ్లవల్లేరు ముదినేపల్లి వెళ్లే రహదారిలో ఉన్న గుంతల్లో వర్షం నీరు నిలిచిపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ప్రధాన రహదారులు వర్షపు నీరు నిలచిపోవటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.

అమలాపురం వరకు బస్సు సర్వీసు పొడిగింపు

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డ ఆర్టీసీ డిపో నుండి నడుపుతున్న నాగాయలంక నరసాపురం బస్ సర్వీసును అమలాపురం వరకు పొడిగిస్తూ మార్పు చేసినట్లు డిపో మేనేజర్ కే హనుమంతరావు తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ శుక్రవారం నుండి ఈ బస్సు సర్వీస్ మార్పును చేస్తున్నట్లు చెప్పారు. ఉదయం 6:20 గంటలకు నాగాయలంక నుండి బయలుదేరి 6:50 గంటల కు అవనిగడ్డ నుండి బయలుదేరి మచిలీపట్నం బంటుమిల్లి కతి వెన్ను భీమవరం పాలకొల్లు రాజోలు అమలాపురం వెళ్లి తిరిగి అదే మార్గంలో అమలాపురంలో మధ్యాహ్నం ఒకటి నలభై గంటలకు బయలుదేరి నాగాయలంక అవనిగడ్డకు చేరుతుందని చెప్పారు. అందువల్ల అవనిగడ్డ పరిసర ప్రాంత ప్రయాణికులు ఈ బస్సు సర్వీసును సద్వినియోగం చేసుకోవాలని డిపో మేనేజర్ కోరారు.

ఆపరేషన్ సిందూర్‌పై హర్షం

ప్రజాశక్తి - గుడివాడ : ఆపరేషన్ సిందూర్ విజయంతో భారత సత్తా ఏంటో ప్రపంచానికి మరోసారి తెలిసిందని ఎమ్మెల్యేలు వెనిగండ్ల రాము, కాగిత కృష్ణ ప్రసాద్‌లు హర్షం వ్యక్తం చేశారు. బుధవారం స్థానిక ఏలూరురోడ్డులోని టిడిపి కార్యాలయం ప్రజావేదికలో ఎమ్మెల్యేలు వెనిగండ్ల రాము, కాగిత కృష్ణప్రసాద్‌లు ఆపరేషన్ సింధూర్ విజయవంతం కావడంపై హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉగ్రవాద శిబిరాలపై దాడి చేసిన భారత్ దాడులతో ముష్కరులకు సరైన సమాధానం ఇచ్చిందన్నారు. సాధారణ పౌరులకు హాని కలగకుండా ఖచ్చితమైన ప్రాంతాల్లో దాడులు చేయడంతో భారత్ టెక్నాలజీ శక్తి ప్రపంచానికి తెలిసిందన్నారు. సాధారణ పౌరులకు హాని కలిగించకుండా దాడులు చేసిన భారత ఆర్మీకి అభినందనలు తెలిపి, జై భారత్ అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ స్టేడియం కమిటీ వైస్ ఛైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, టిడిపి పట్టణాధ్యక్షుడు దింట్యాల రాంబాబు, మార్కెట్ యార్డ్ ఛైర్మన్ చాట్రగడ్డ రవి, తదితరులు పాల్గొన్నారు.

సమ్మె నోటీసు అందజేత

ప్రజాశక్తి-గన్నవరం: కార్మి కుల సమస్యలపై ఈనెల 20వ తేదీన జరిగే సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ సిఐటియు ఆధ్వ ర్యంలో బుధవారం సూరం పల్లి పారిశ్రామి కవాడలో కరపత్రాలు పంపిణీ చేశారు. కార్మికులతో మాట్లాడి సమ్మెలో పాల్గొనాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు కళ్లం వెంకటేశ్వరరావు, రాంబాబు, ఏసుదాసు, ఆంతోని పాల్గొన్నారు. **కంకిపాడు:** ఐసిడిసి ప్రాజెక్టు ఆఫీసులో సమ్మె నోటీసు అందించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ కంకిపాడు మండల కార్యదర్శి టీ నరేష్, పెనమలూరు మండల కార్యదర్శి ఉప్పాడ త్రిమూర్తులు, వై.లక్ష్మీప్రసన్న, రమాదేవి పాల్గొన్నారు. ఈనెల 20వ తారీకున జరిగే దేశవ్యాప్త సమ్మె పిలుపులో భాగంగా తాడిగడప మున్సిపాలిటీ కార్మికుల తరపున మున్సిపల్ కమిషనర్ భవానీ ప్రసాద్‌కు సమ్మె నోటీసును బుధవారం నాయకులు అందించారు. సమ్మె నోటీసు ఇచ్చిన వారిలో పెనమలూరు సిఐటి యు కార్యదర్శి ఉప్పాడ త్రిమూర్తులు, సిఐటియు కార్మిక నాయ కులు కాసిం, తాడిగడప మున్సిపాలిటీ సిఐటియూ అధ్యక్షు రాలు సరళ, తాడిగడప మున్సిపాలిటీ సిఐటియు కోశాధికారి రత్నకర్ణ, జోజి మేరీ పాల్గొన్నారు.

మచిలీపట్నం నుంచి కోర్టులు తరలిపోకుండా చూడాలి

ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్ : జిల్లా ముఖ్య కేంద్రం మచిలీపట్నంలో న్యాయ స్థానాల ప్రాము ఖ్యత రోజురోజుకు తగ్గి పోవడం ఆందోళన కరమని మచిలీ పట్నం బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు లంకిశెట్టి బాలాజీ అన్నారు. బుధవారం మచిలీపట్నంలో విలేకరులతో మాట్లాడుతూ కృష్ణాజిల్లా స్థాయిలో వయోవృద్ధుల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఆరవ అదనపు జిల్లా కోర్టు ను మచిలీపట్నం నుండి అవనిగడ్డకు తరలిస్తూ రాష్ట్ర హైకోర్టు ఆదేశాలు జారీ చేసిందన్నారు. గతంలో కక్షిదారుల ముంగిట కే న్యాయం పేరుతో మచిలీపట్నంలో ఉన్న కోర్టులు కేసుల పరిధిని తగ్గించి గతంలో గుడివాడ, నూజివీడు, నందిగామలో అదనపు జిల్లా కోర్టులు ఏర్పాటు చేయడంతో మచిలీపట్నంలో కేసుల విచారణ గణనీయంగా తగ్గిపోయిందన్నారు.. ఇప్పుడు 6వ అదనపు జిల్లా కోర్టును కూడా అవనిగడ్డ కి తరలింపు ఏర్పాటు చేయడంతో మచిలీపట్నం ప్రాముఖ్యత మరింత తగ్గిపోయిం దన్నారు.

నియాన్ మహీంద్ర నూతన షోరూం ప్రారంభం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : మహీంద్ర డీలర్ నియాన్ ఆటో నూతన షోరూంను బుధవారం ఉదయం కానూరులో వరుణ్ గ్రూప్ చైర్మన్ ప్రభు కిషోర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభు కిషోర్ మాట్లాడుతూ నియాన్ ఆటో అతి తక్కువ కాలంలో సాధించిన వేగవంతమైన అభివృద్ధిని ప్రశంసించారు. వినియోగదారుల అనుభవాన్ని ప్రాధాన్యతగా తీసుకుంటూనూతన ప్రమాణాలను నెలకొల్పే దిశగా సంస్థ దృష్టి సారిస్తుందన్నారు. మహీంద్ర అండ్ మహీంద్ర సేల్స్ హెడ్ పవన్ కుమార్ మాట్లాడుతూ అత్యాధునిక సదుపాయాలతో, విస్తృత స్థలం, డిజిటల్ ఫస్ట్‌గా షోరూంను తీర్చిదిద్దినట్లు తెలిపారు. ఎస్‌యువి, ఎలక్ట్రిక్ వాహనాలు ప్రత్యేక విభాగాలున్నాయని అన్నారు. నియాన్ గ్రూప్ గత 12 ఏళ్లుగా మహీంద్ర బ్రాండ్‌కు నమ్మకమైన భాగస్వామిగా ఉందని అన్నారు. నూతన వర్క్‌షాప్ కూడా ప్రారంభించినట్లు తెలిపారు. మహీంద్ర అన్ని వాహనాలకు సర్వీస్ అందించ నున్నట్లు ఈ కార్యక్రమంలో వరుణ్ గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ వరుణ్ దేవ్, వరుణ్ గ్రూప్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ హర్ష, సచిన్ గుప్తా పలువురు నగర ప్రముఖులు పాల్గొన్నారు.

సూత్రా వేసవి వస్త్రాల ప్రత్యేక ఎగ్జిబిషన్ ప్రారంభం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : వేసవి సందర్భంగా ప్రత్యేక వస్త్రాల శ్రేణిని అందుబాటులోకి తీసుకువచ్చేలా సూత్రా ఫ్యాషన్ ఎగ్జిబిషన్‌ను ఏర్పాటు చేసినట్టు సూత్ర రీజనల్ కోఆర్డినేటర్ ఉమేష్ మాంద్య తెలిపారు. విజయవాడ నగరంలోని శ్రీ శేషసాయి కళ్యాణ వేదికలో బుధవారం సూత్రా ఎగ్జిబిషన్‌ను అతిథులుగా హాజరైన వి.ఎన్.మోదడుగు విజయలక్ష్మి, ఎఎన్ కూన జ్యోతి, బి.అనిత, పి.రూప లావణ్య, వాణి ఉషశ్రీ, వి.మాలతితో కలిసి ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ ఫ్యాషన్ దుస్తులతో పాటు హాయినిచ్చే వేసవి దుస్తుల ప్రదర్శనను ఏర్పాటు చేసామన్నారు. ఈ ప్రదర్శన అమ్మకాలు మే 7,8 తేదీల్లో రెండు రోజులు మాత్రమే ఉదయం 10 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు ఉంటుందన్నారు. ఇది ఒక అద్భుతమైన ఫ్యాషన్ ప్రపంచం అని, అన్ని రకాల సాంప్రదాయ, ఆధునిక వస్త్రాలు ప్రతి వేడుకకు అవసరమైనవి ఈ ప్రదర్శనలో లభిస్తాయన్నారు. రాజ్ రూపికాస్, వారసత్వ ఉత్తమ ఫ్యాషన్స్ నిలయం ఖ్వాహిష్, ఆధునిక ఫ్యాషన్స్‌కు అద్దం పట్టే శైరీ ఫ్యాషన్ కోర్ట్, సమకాలీన వస్త్ర నందనం సదా ముంబాయి, వేసవిని మైమరపించే ఎత్నిక్ వేర్ టెక్నో డార్జి, మహాలక్ష్మి జ్యుయలర్స్, హెర్సాఖీ జ్యుయల్స్, ఎస్‌జెఎస్ జ్యుయలర్స్ వంటి సంస్థలు తమ ఉత్పత్తులను ఈ ప్రదర్శనలో మీకు అందుబాటులో ఉంచాయని చెప్పారు. ఈ సూత్రా ప్రదర్శన వేసవిలో సౌకర్యంగా ఉండే స్టయిల్ మిళితమైన వస్త్రాలతో ఉంటుందన్నారు. విభిన్న తరహా రకాల ఇక్కడ కూడా అలాగే ఉందన్నారు. ఎన్నో దుస్తులు ఈ ప్రదర్శనలో నిర్వాహకులు అందుబాటులో ఉంచామన్నారు. పండుగలు, వివాహాల వంటి అన్ని వేడుకలకు అవసరమైన అన్ని సంప్రదాయ వస్త్రాలు, ఫ్యాషన్ దుస్తులు ఈ ప్రదర్శనలో ఉన్నాయన్నారు.

సూత్రా ఎగ్జిబిషన్ ప్రారంభించిన నిర్వాహకులు

మా బకాయిలు చెల్లించండి

ఫెడరేషన్ ఆఫ్ అన్ ఎయిడెడ్ స్కూల్స్ అసోసియేషన్

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : రైట్ టు ఎడ్యుకేషన్ (విద్యా హక్కు చట్టం) చట్టం ప్రకారం ప్రైవేట్ పాఠశాలలో ప్రవేశాలు పొందిన విద్యార్థులకు సంబంధించి ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లింపుపై ప్రభుత్వం స్పష్టమైన నిర్ణయం ఇవ్వలేదని, వెంటనే బకాయిలు చెల్లింపు చేయాలని ఎపి ప్రైవేట్ అన్ ఎయిడెడ్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ అధ్యక్షులు తులసి విష్ణు ప్రసాద్ అన్నారు. ఫెడరేషన్ ఆఫ్ అన్ ఎయిడెడ్ స్కూల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం నగరంలోని సిద్ధార్థ ఆడిటోరియంలో అసోసియేషన్ సభ్యులతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా తులసి విష్ణు ప్రసాద్ మాట్లాడుతూ స్కూల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పలు సమస్యలను వివరించేందుకు విద్యాశాఖ అధికారులతో సమావేశమైనట్లు తెలిపారు. తమ సమస్యలను విద్యా శాఖ మంత్రికి, విద్యా శాఖ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. ప్రధానంగా విద్యా హక్కు చట్టం ప్రకారం 12 (1)సి ప్రకారం ప్రైవేట్ పాఠశాలలో చేర్చుకున్న విద్యార్థులకు ఫీజులు ప్రభుత్వమే చెల్లించాల్సి ఉందని అన్నారు. అయితే మూడు సంవత్సరాలుగా ఫీజులు చెల్లించడం లేదని అన్నారు. దీని గురించి కూడా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. విద్యాశాఖ అధికారులతో జరిగిన చర్చల్లో 2025 -26 విద్యా సంవత్సరం నిర్వహించాల్సిన ప్రవేశాల గురించి మాత్రమే చర్చించామని గత బకాయిలు గురించి చర్చకు రాలేదని అన్నారు. ఈ విద్యా సంవత్సరం నిర్వహించే ప్రవేశాలకు సంబంధించి విద్యార్థికి కేవలం రూ.10 వేలు మాత్రమే ఇస్తామని సూచన ప్రాయంగా తెలిపారని, అది సహేతుకంగా లేదని పాఠశాలల్లో ఎంత ఫీజు ఉంటే అంత చెల్లించాలని అన్నారు. ఈ నెల 19న మరోసారి జరిగే సమావేశంలో ఫీజు విషయం, బకాయిలపై స్పష్టత వచ్చే అవకాశం ఉందన్నారు. ప్రస్తుతం ఉన్న పాఠశాలలను నాలుగు గ్రేడ్లుగా విభజించి వాటి ప్రకారం ఫీజు నిర్ణయిస్తారని అధికారులు చెప్పారని దానికి తమ అసోసియేషన్ సుముఖంగా లేదని అన్నారు. మూడు ఏళ్లకు సుమారు 80 కోట్ల దాకా బకాయిలు ఉన్నాయని వెంటనే చెల్లించాలని అన్నారు. ఇండిపెండెన్ మేనేజ్మెంట్ స్కూల్స్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీకాంత్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 10332 పాఠశాలలు విద్యా హక్కు చట్ట ప్రకారం 12 (1) సి ప్రకారం అడ్మిషన్లు నిర్వహిస్తున్నామని అన్నారు. దీనికి సంబంధించిన ఫీజుల నిర్ణయం, ప్రైవేట్ పాఠశాలల సమస్యల గురించి విద్యా శాఖ అధికారులకు వివరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో యునైటెడ్ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీనివాస్ పలు పాఠశాలల నుండి ప్రతినిధులు పాల్గొన్నారు.

ఆర్‌కె కళాశాలలో సాంకేతిక సదస్సు

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : స్థానిక ఆర్కే కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్‌లో వారం రోజులుగా డ్రోన్ టెక్నాలజీ మీద జరుగుతున్న వర్క్‌షాప్ ముగింపు బుధవారం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్, చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య, కళాశాల సెక్రటరీ డాక్టర్ మద్దులూరు మహేంద్రనాథ్, ట్రెజరర్ మద్దూరి అమర్నాథ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రథమ సంవత్సరం కంప్యూటర్ సైన్స్ డేటా సైన్స్, ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ అండ్ మిషన్ లెర్నింగ్ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని డాక్టర్ నరేష్ సహకారంతో ప్రథమ సంవత్సరం విభాగ అధిపతులు డాక్టర్ వి మురళీకృష్ణ, కె.గురు కిషన్ ఆధ్వర్యంలో ఈ సాంకేతిక సదస్సులో నిర్వహించారు. ఈ సదస్సులో విద్యార్థులు ప్రస్తుతం వాడుతున్న డ్రోన్ ఎన్ని రకాలున్నాయో తెలుసుకున్నారు. ముగింపు కావడంతో బుధవారం కళాశాల చైర్మన్ సెక్రటరీ ట్రెజరర్, కళాశాల ప్రిన్సిపల్ వైస్ ప్రిన్సిపల్ ఆధ్వర్యంలో డ్రోన్ షో నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని కళాశాల చైర్మన్, చీరాల ఎమ్మెల్యే మద్దూరి మాలకొండయ్య మాట్లాడుతూ మన కళాశాల విద్యార్థులు మన రాష్ట్ర రాజధానికి చెరువులో ఉండి మన రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించ తలపెట్టిన డ్రోన్ టెక్నాలజీలో ముందుగా ఉండాలని, ఆకాంక్షతో కళాశాల ప్రిన్సిపల్ రామకష్ణ ఆధ్వర్యంలో ఈ వర్క్‌షాప్ నిర్వహించడం చాలా ఆనంద దాయకమన్నారు. కళాశాల సెక్రటరీ డాక్టర్ మహేంద్రనాథ్ మాట్లాడుతూ కళాశాల నూతన కార్యాలు చేపట్టడంలో ఎప్పుడూ ముందుంటుందని వాటన్నిటినీ అంది పుచ్చుకోవడానికి కళాశాల విద్యార్థులను ఎప్పటికప్పుడు నూతన సాంకేతికతను జోడించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ట్రెజరర్ ఎం గౌరీ అమర్నాథ్, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.రామకృష్ణయ్య విద్యార్థులు వివిధ విభాగాధిపతులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొని, డ్రోన్ షోను తిలకించడం, వాటిని ఉపయోగించుకోవడం తెలుసుకున్నారు.

సదస్సు అనంతరం డ్రోన్ షో నిర్వహిస్తున్న దృశ్యం

అల్లూరి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న విద్యార్థులు

అల్లూరి సీతారామరాజు వర్ధంతి

ప్రజాశక్తి - తిరువూరు : విప్లవ వీరుడు అల్లూరి సీతారామ రాజు వర్ధంతిని తిరువూరు సుందరయ్య విజ్ఞానకేంద్రంలో జనవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత వేసవి శిక్షణ సెంటర్లో బుధవారం విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించారు. ప్రజాసంఘాల నాయకులు పి.శ్రీనివాసరావు దేశం కోసం అల్లూరి సీతారామరాజు చేసిన ప్రాణత్యాగం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో జెవివి నాయకులు ఎం.హరికృష్ణ, ఎం.రాం ప్రదీప్, కె.పాపారావు, ఎస్.జగన్మోహన్‌రావు, పి.వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వాలు మారినా... మారని రోడ్ల దుస్థితి

ప్రజాశక్తి - మైలవరం : ప్రభుత్వాలు ఎన్ని మారిన రహదారుల దుస్థితి మారడం లేదు. ఎలాంటి అనుమతులు లేకుండా ఎక్కువ బిల్లులు చేసుకోవాలనే ఉద్దేశంతో హడావుడిగా రహదారి పనులు ప్రారంభించడంతో అవి పూర్తికాక, సదరు కాంట్రాక్టర్ పత్తాలేకుండా పోవడంతో స్థానికులు వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సంఘటన జిల్లా మైలవరం మండలంలో చోటుచేసుకుంది.

వెల్వడం నుండి : మైలవరం నుండి నూజివీడు వెళ్లే ఆర్ అండ్ బి రహదారి చంద్రాల వరకు 13 కిలోమీటర్లు ఉంది. అయితే వెల్వడం అయ్యప్ప స్వామి గుడి నుండి 5 కిలోమీటర్ల మేర ఉన్న తారు రోడ్డును తొలగించి దాని స్థానంలో రహదారి నిర్మాణానికి 4నెలల క్రితం శ్రీకారం చుట్టారు. తారు రోడ్డును తొలగించకుండా దాని పై డస్ట్ బేబీ చిప్స్ వేసి తారు వేస్తే సరిపోయేది. కానీ గుత్తేదారు గతంలో ఉన్న తారు రోడ్డు రహదారిని తొలగించి దాని స్థానంలో వేటమిక్స్ (40ఎ,20ఎ) పోశారు. గతంలో ఉన్న తారు రోడ్డును తొలగించడంతో ఎక్కువ బిల్లులు చేసుకోవచ్చని ఉద్దేశంతోనే ఈ విధంగా చేశారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. చేసిన కొంత పనికి బిల్లులు రాకపోవడంతో ఆ గుత్తేదారు పనులను నిలిపివేసినట్లు పలువురు ఆరోపిస్తున్నారు.

దుమ్ముతో ఇక్కట్లు : రహదారి పనులు మొదలుపెట్టి నాలుగు నెలలు దాటుతున్నా ఎక్కడ పనులు అక్కడే నిలిచిపోవడంతో స్థానికులు, వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. సూదుల్లా ఉన్న కంకర రాళ్లతో ద్విచక్ర వాహనదారులు పలు వాహనదారులు ఇబ్బందులు పడుతున్నట్లు పలువురు వాపోతున్నారు. వాహనాలు వెళ్ళే సమయంలో టైర్లు కింద పడిసూదుల్లా ఉన్న కంకర రాళ్ళు రహదారికి ఇరువైపుల వెళుతున్న వాహనదారులు స్థానికులకు, తగలడంతో ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని పలువురు అంటున్నారు. పలు వాహనాలు వెళ్లే సమయంలో డస్ట్ పైకి లేవడంతో దారి కనిపించక ఎదురెదురుగా పలు వాహనాలు ఢీకొని ప్రమాదాలు జరుగుతున్నాయని వాహన దారులు పేర్కొంటున్నారు. నివాస గృహాల్లోకి డస్ట్ చేరటంతో గృహిణులు ఇల్లంతా దుమ్ము మయం అవుతుందని అంటున్నారు. పాదచారులు, వాహనదారులు కళ్ళల్లోకి దుమ్ముచేరి రోగాల బారిన పడటంతో పాటు, ఎదురెదురుగా వాహనాలు కనిపించక ఢీకొనటంతో ప్రమాదాలు జరుగుతున్నాయని పలువురు పేర్కొంటున్నారు. ఇంత జరుగుతున్నా అధికారులు మాత్రం మాకు సంబంధం లేదంటూ చేతులు దులుపుకుంటున్నారు.

అనుమతులు లేకుండానే : ఒక రహదారి అభివృద్ధి చేయాలంటే దానికి సంబంధించిన అధికారులు పరిశీలించి ఎంత ఖర్చవుతుందో ఎస్టిమేషన్ వేసి టెండర్లు పిలుస్తారు. కానీ ఇక్కడ అలాంటిదేమీ జరగలేదు. ఎలాంటి అనుమతులు లేకుండానే నియోజకవర్గానికి చెందిన ఒక ప్రజా ప్రతినిధి హడావుడిగా పనులు ప్రారంభించి ఎక్కువ మొత్తంలో బిల్లులు చేయించుకోవచ్చు అని ఉద్దేశంతోనే ఈ పనులు ప్రారంభించారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఆ ప్రజా ప్రతినిధి వేసిన ఎస్టిమేషన్‌ను సిఎం పేషీకి పంపగా తిరస్కరించి పంపినట్లు సమాచారం. దీంతో రహదారి పనులు మూలన పడ్డాయి. అసంపూర్తి రహదారితో పలువురు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అసంపూర్తి రహదారి గురించి ర.భ.స. మైలవరం ఈ ఈ ఏడుకొండలను, వివరణ కోరగా ఈ రహదారి విషయంలో కొన్ని చిక్కులు ఉన్నాయని వారం రోజుల్లో సమస్య పరిష్కారమవుతుందని పూర్తి వివరాలు త్వరలో వెల్లడిస్తానని తెలిపారు.

వెల్వడం నుండి చంద్రాల వెళ్లే రహదారిపై వాహనాలు వెళ్లే సమయంలో ఎగసిపడుతున్న దుమ్ము

మైలవరం మండలం వెల్వడం నుండి చంద్రాల వెళ్లే రహదారిపై కంకర రాళ్లు

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.